ఖైరతాబాద్ గణేశుడి నిమజ్జనానికి ఏర్పాట్లు





# PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd


మేఘస్టార్ చిరంజీవి వరద బాధితులకు యాబై లక్షలు ఆర్థిక సహాయం...





Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక - 262 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 07 రూ - 03/- మంగళవారం 17 సెప్టెంబర్ 2024


# సచివాలయం ఎదుట స్వర్గీయ రాజీవ్ గాంధీ విగ్రహం ఆవిష్కరణ...



**హైదరాబాద్, సెప్టెంబర్ 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** దేశ భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలన్న సమున్నతమైన ఆశయంతో మాజీ ప్రధానమంత్రి, స్వర్గీయ రాజీవ్ గాంధీ అనేక విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చారని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి చెప్పారు. తెలంగాణ సచివాలయం ఎదుట ఏర్పాటు చేసిన రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో సీఎంగారు మాట్లాడుతూ, రాజీవ్ గాంధీ, వారి కుటుంబం దేశం కోసం చేసిన త్యాగాలను గుర్తుచేశారు.దేశ భవితవ్యాన్ని యువత నిర్దేశించాలన్న లక్ష్యంతో 18 ఏళ్లకు ఓటు హక్కు కల్పించడం, పంచాయతీలే పట్టుగొమ్మలని విశ్వసించి వాటికి నేరుగా నిధులు చేర్చాలన్న సంకల్పంతో 73, 74 వ రాజ్యాంగ సవరణ చేయడం, చట్ట సభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించడం, సాంకేతిక విప్లవంతో దేశాన్ని 21 శతాబ్దంలోకి నడిపించడం వంటి వివరాలు 2లో

# తెలుగు రాష్ట్రాలకు మరో రెండు వందే భారత్ రైళ్లు

## - వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని మోడీ



**అహ్మదాబాద్, సెప్టెంబర్ 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలుగు రాష్ట్రాలకు మరో రెండు వందేభారత్ రైళ్లు అందుబాటులోకి వచ్చాయి. దుర్గ్–విశాఖపట్నం వందేభారత్ రైలును సోమవారం ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్‌గా ప్రారంభించారు. ఇప్పటికే విశాఖపట్నం– సికింద్రాబాద్, భువనేశ్వర్–విశాఖపట్నం, సికింద్రాబాద్– విశాఖ మధ్య వందేభారత్ రైళ్లు నడుస్తున్నాయి. ఇది విశాఖపట్నం నుంచి ప్రయాణించే నాలుగోది. రాయ్‌పుర్–విజయనగరం మార్గంలో ఇది మొదటిది. దీంతో పాటు నాగ్‌పుర్–సికింద్రాబాద్ వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌ను కూడా మోదీ ప్రారంభించారు. సికింద్రాబాద్–నాగ్‌పుర్ వందేభారత్ ఎక్స్‌ప్రెస్ ప్రయాణికులకు 19వ తేదీ నుంచి అందుబాటులోకి రానుంది. దుర్గ్–విశాఖపట్నం (20829) వందే భారత్.. దుర్గ్ నుంచి వారానికి 6 రోజులు(గురువారాలు మినహా) 05.45 గంటలకు బయలుదేరుతుంది. అదే రోజు 13.45 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో విశాఖపట్నం–దుర్గ్ (20830) వందే భారత్ విశాఖపట్నం నుంచి వారానికి 6 రోజులు (గురువారాలు మినహా) 14.50 గంటలకు బయలుదేరుతుంది. అదే రోజు రాత్రి 22.50 గంటలకు దుర్గ్ చేరుకుంటుంది. ఈ నెల 20 నుంచి ఈ రైలు రెగ్యులర్‌గా తిరగనుంది. వందేభారత్ రైళ్ల ప్రారంభం సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. ప్రతిపక్షాలు తన ప్రవర్తించిన తీరును గుర్తు చేసుకున్నారు. మూడోసారి అధికారంలోకి వచ్చిన తొలి 100 రోజుల్లో ప్రతిపక్షాలు నన్ను అనేకసార్లు ఎగతాళి చేశాయన్నారు. అయితే, ప్రతిపక్షాల అవమానాలకు స్పందించకూడదని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. వివరాలు 2లో

# అన్నా హజారే పట్ల బాధగా ఉంది

## కేజ్రీవాల్ తీరును ఉటంకిస్తూ కిరణ్ రిజిజు పోస్ట్



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రముఖ సామాజిక కార్యకర్త, అవినీతి వ్యతిరేక ఉద్యమ నేత అన్నా హజారే పట్ల బాధగా ఉందని కేంద్రమంత్రి కిరణ్ రిజిజు వ్యాఖ్యానించారు. దిల్లీ సీఎంగా అరవింద్ కేజ్రీవాల్ రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించిన నేపథ్యంలో మంత్రి ఎక్స్ వేదికగా స్పందించారు. అన్నాహజా విషయంలో చింతిస్తున్నాం. ఆయన కంటే వివరాలు 2లో

# తెలంగాణ తల్లి విగ్రహాలకు నేడు పాలాభిషేకం

## - బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పిలుపు



**హైదరాబాద్, సెప్టెంబర్ 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** సచివాలయం ముందు తెలంగాణ తల్లి విగ్రహం స్థానంలో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించడానికి వ్యతిరేకంగా నేడు రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ తల్లి విగ్రహాలకు పాలాభిషేకాలు చేయాలని బీఆర్ఎస్ పార్టీ నిర్ణయించింది. తెలంగాణలోని అన్ని నియోజకవర్గాల్లో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రజలకు పిలుపునిచ్చారు. తెలంగాణ తల్లి కోసం కేటాయించిన స్థానంలో కేవలం రాజకీయ దురుద్దేశంతో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని పెట్టి, తెలంగాణ తల్లిని అవమాన పరిచిన రేవంత్ రెడ్డి వైఖరిని ప్రతి ఒక్కరు ఖండించాలన్నారు. తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీసిన కాంగ్రెస్ పార్టీకి, రేవంత్ రెడ్డికి తెలంగాణ ప్రజలు బుద్ధి చెబుతారు. తెలంగాణ అస్తిత్వంతో పెట్టుకున్నోళ్లెవరూ రాజకీయాల్లో బతికి బట్టకట్టలేరన్న విషయం రేవంత్ రెడ్డి గుర్తుంచుకోవాలని బీఆర్ఎస్ పార్టీ పేర్కొంది.


# ఆంధ్రా, తెలంగాణ పేరుతో రాజకీయాలు

## అలాంటి వారి కుట్రలు భగ్నం చేస్తాం: దానం

**తిరుమల, సెప్టెంబర్ 16 (పిసిడబ్ల్యూ న్యూస్):**ఆంధ్రా, తెలంగాణ అంటూ చేసే కుట్రలను భగ్నం చేస్తామని ఎమ్మెల్యే దానం అన్నారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు భారాసకు తగిన బుద్ధి చెప్తారని ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. తిరుమల శ్రీవారిని వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో ఆయన దర్శించుకున్నారు.మీడియాతో మాట్లాడారు. తెలంగాణలో మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన అరెకపూడిపై విమర్శలు చేసిన కౌశిక్ రెడ్డికి ప్రజలు బుద్ధి చెప్తారన్నారు. ఇప్పటికైనా కౌశిక్‌రెడ్డి ఎమ్మెల్యేగా ప్రజా సమస్యలపై ఆలోచించాలని హితవు పలికారు. హైదరాబాద్ నగరంలోని చెరువుల్లో కబ్జాకు గురైన భూములను రక్షించేందుకు తెలంగాణ ప్రభుత్వం హైడ్రాను తీసుకొచ్చినట్లు దానం నాగేందర్ తెలిపారు. రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసమే సీఎం ఈ వ్యవస్థను తీసుకొచ్చారన్నారు. అన్యాక్రాంతమైన ప్రాంతాల్లో నివాసం ఉన్న వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని హైకోర్టు తీర్పు ఇచ్చిందన్నారు. రేవంత్‌రెడ్డి పాలనలో రాష్ట్రం అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు.

# 40వేల మెగావాట్ల గ్రీన్ పవర్ ఉత్పత్తి లక్ష్యం

## 2035 నాటికి చేరుకోవాలన్న పట్టుదల గ్రీన్ పవర్ పెట్టుబడిదారుల సభలో భట్టి



**గాంధీనగర్, సెప్టెంబర్ 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్రం 2035 నాటికి 40,000 మెగావాట్ల గ్రీన్ పవర్‌ను ఉత్పత్తి చేయాలన్న లక్ష్యంతో ముందుకెళ్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. సోలార్ పవర్‌తో నిరంతర విద్యుత్ లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు. అలాగే రైతులకు సోలార్ పవర్ ద్వారా అందించే కార్యక్రమం చేపట్టామని అన్నారు. గుజరాత్ రాష్ట్రం గాంధీనగర్‌లోని మహాత్మా మందిర్ కన్వెన్షన్ అండ్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో ప్రధాని నరేంద్రమోదీ అధ్యక్షతన ప్రారంభమైన నాలుగో ప్రపంచ గ్రీన్ పవర్ పెట్టుబడిదారుల సభలో భట్టి పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలో గ్రీన్ పవర్ ఉత్పత్తికి ఉన్న మార్గాలు.. రాష్ట్ర ప్రభుత్వ విధానాలను వివరించారు. రాబోయే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) సిటీ, ఫోర్త్ సిటీ, మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్‌ను ముందుకు తీసుకెళ్లాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి తెలిపారు. ఇంటెలిజెన్స్ సిటీ, ఫ్యూచర్ సిటీ సుస్థిర సాంకేతికత చుట్టూ రాష్ట్రాభివృద్ధి కేంద్రీకృతమై ఉంది. కీలక పారిశ్రామిక కారిడార్లను అనుసంధానం చేయడానికి ప్రాంతీయ రింగ్ రోడ్డు, మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్‌ను ముందుకు తీసుకెళ్లనున్నట్టు చెప్పారు. రాష్ట్రంలో రెండు ప్రధాన హైడ్రో ప్రాజెక్టులు ఉన్నాయని, ఇక్కడ పంప్డ్ స్టోరేజ్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేపట్టడానికి ఇంకా అవకాశాలు ఉన్నాయని తెలిపారు. సోలార్ రంగంలో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపే వారంతా హైదరాబాద్‌కు రావాలని డిప్యూటీ సీఎం కోరారు.

# తెలంగాణలో విద్యావ్యవస్థ రోజురోజుకు పతనం

- సంక్షేమ హాస్టళ్లలో సమస్యలను తక్షణమే పరిష్కరించాలి
- సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్‌రావు బహిరంగ లేఖ



**హైదరాబాద్, సెప్టెంబర్ 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో విద్యావ్యవస్థ రోజురోజుకు పతనమవుతుందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ హాస్టళ్లలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్‌రావు బహిరంగ లేఖ రాశారు. దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే నిర్మితమవుతుందన్న మాటలకు అత్యంత ప్రాధాన్యమిచ్చిన కేసీఆర్ రాష్ట్రంలో విద్యావ్యవస్థ బలోపేతానికి అనేక చర్యలు తీసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేశారు. పేద, మధ్య తరగతి విద్యార్థులు బాగా చదివి ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలనే ఆలోచనతో పెద్ద సంఖ్యలో గురుకులాలను ఏర్పాటు చేశారు. ఇందుకోసం పెద్ద మొత్తంలో నిధులు కేటాయించి ఆరోగ్యకరమైన వాతావరణంలో నాణ్యమైన విద్యను అందించారు. కానీ 9 నెలల మీ పాలన వల్ల ప్రభుత్వ విద్యావ్యవస్థ పతనావస్థకు వివరాలు 2లో

# ప్రపంచ ఫార్మా బ్రాండ్‌గా హైదరాబాద్

- జీనోమ్ వ్యాలీలో ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు



## మేఘస్టార్ చిరంజీవి వరద బాధితులకు యాభై లక్షలు ఆర్థిక సహాయం...



**హైదరాబాద్, సెప్టెంబర్ 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** వరద బాధితుల సహాయార్థం అగ్రనటుడు, కేంద్ర మాజీ మంత్రి 'మెగాస్టార్' చిరంజీవి గారు ముఖ్యమంత్రి సహాయ నిధికి 50 లక్షల రూపాయలు విరాళం అందించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వారి జూబ్లీహిల్స్ నివాసంలో కలిసిన చిరంజీవి ఈ మేరకు విరాళం చెక్కును అందజేశారు. అలాగే తన కుమారుడు రామ్ చరణ్ తరపున మరో యాభై లక్షల రూపాయల చెక్కును కూడా CMRFకు చిరంజీవి గారే అందజేశారు. సహాయ కార్యక్రమాల్లో ప్రభుత్వానికి అండగా నిలిచి ఔదార్యం చాటుకున్న చిరంజీవి కుటుంబానికి ముఖ్యమంత్రి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంలో సీఎం వెంట మంత్రి సీతక్క కూడా ఉన్నారు.

## సీఎంని కలిసిన వరంగల్ ఎంపి డా. కడియం కావ్య



**హనుమకొండ ప్రతినిధి: సెప్టెంబర్ 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించారు. ప్రజల సమస్యల పట్ల వేగంగా స్పందిస్తూ.. సమస్యల పరిష్కారాన్ని కృషి చేస్తున్న ఎంపీ డాక్టర్ కావ్య ను ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి అభినందించారు.

## వీధి కుక్కల దాడిలో 30 గొర్రెలు మృతి

**రంగారెడ్డి, సెప్టెంబర్ 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండలంలో దారుణం జరిగింది. వీధి కుక్కల దాడిలో 30 గొర్రెలు మృతి చెందగా..చాలా గొర్రెలు గాయపడ్డాయి. మండల కేంద్రంలో ఎల్లంపల్లి శ్రీశైలం అనే రైతు గత కొన్ని సంవత్సరాల నుంచి గొర్రెల పెంపకంతో జీవనం కొనసాగిస్తున్నాడు. ఎప్పటిలాగే గొర్రెలను మేత కోసం తీసుకెళ్లి తిరిగి వచ్చిన తర్వాత కొట్టంలో ఉంచి ఇంటికి వెళ్లాడు. అయితే రాత్రి సమయంలో కుక్కలు గొర్రెల మందలోకి చొరబడి సుమారు 30 గొర్రెలపై దాడి చేసి చంపేశాయి. తెల్లారుజామున గొర్రెలను కుక్కలు లాక్కొని తీసుకెళ్లడాన్ని గమనించిన రైతు శ్రీశైలం వాటి నుంచి విడిపించేందుకు ప్రయత్నం చేసినా ఫలితం లేకుండా పోయింది. అప్పటికే చాలా గొర్రెలపై కుక్కలు దాడి చేశాయి. దాదాపు 3 లక్షల వరకు నష్టపోయిందని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. తనను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నాడు.

## సచివాలయం ఎదుట స్వర్గీయ రాజీవ్ గాంధీ విగ్రహం ఆవిష్కరణ...

(మొదటి పేజీ తరువాయి)

రాజీవ్ గాంధీ తీసుకొచ్చిన సంస్కరణలను వివరించారు. దేశం కోసం నెహ్రూ కుటుంబం సర్వం కోల్పోయిందని, నెహ్రూ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత దేశాన్ని ప్రగతి బాటన నడిపించడానికి ఆనాడు ఎడ్యుకేషన్, ఇరిగేషన్ రంగాలకు ప్రాధాన్యతనిచ్చారని అన్నారు. బాక్రానంగల్, నాగార్జునసాగర్, శ్రీశైలం, శ్రీరాం సాగర్ వంటి ప్రాజెక్టులు ఈనాటికీ నెహ్రూ దూరదృష్టికి సజీవ సాక్ష్యాలుగా నిలుస్తున్నాయన్నారు. 563 సంస్థానాలను దేశంలో విలీనం చేయించి దేశ సమగ్రతను కాపాడిన ఘనత నెహ్రూదని కొనియాడారు.బ్యాంకుల జాతీయీకరణ, రాజభరణాల రద్దుతో పాటు దళిత, గిరిజన, బడుగు బలహీన వర్గాల ఆత్మగౌరవం పెరిగేలా భూ పరిమితి చట్టం తెచ్చి జాగీర్దార్లు, జమిందార్ల భూములు పేదలకు పంచిన ఘనత ఇందిరా గాంధీదని గుర్తు చేశారు. నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చడమే కాకుండా లంబాడాలను ఎస్టీలలో చేర్చింది ఇందిరా గాంధీని చెప్పారు.ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి దశాబ్దకాలం దాటుతున్నా తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయలేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఆవిర్భావ ప్రకటన వెలువడిన నాటి గుర్తుగా డిసెంబర్ 9 న సచివాలయ ప్రాంగణ ప్రధాన ద్వారం ముందు వీరనారి తెలంగాణ తల్లి విగ్రహాన్ని ప్రతిష్టిస్తామని చెప్పారు.

## వరద బాధితులకు తెలుగు సినీ ప్రముఖుల విరాళం...







**హైదరాబాద్, సెప్టెంబర్ 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** వరద బాధితుల సహాయార్థం పలువురు సినీ ప్రముఖులు ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళాలు అందించారు. జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రిని కలిసిన యువ నటుడు విశ్వక్ సేన్ గారు 10లక్షల రూపాయల విరాళం చెక్కును అందజేశారు. మరో యువ నటుడు సాయి ధరమ్ తేజ్ 10 లక్షల విరాళం అందించారు. అలాగే, సీనియర్ నటుడు అలీ 3 లక్షల రూపాయల విరాళం చెక్కును అందజేశారు. సహాయ కార్యక్రమాల్లో ప్రభుత్వానికి అండగా నిలిచి ఔదార్యం చాటుకున్న వీరందరికీ ముఖ్యమంత్రి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంలో సీఎం వెంట మంత్రి సీతక్క, ఎంపీ కడియం కావ్య, ఇతర నేతలు ఉన్నారు.

## తెలుగు రాష్ట్రాలకు మరో రెండు వందే భారత్ రైళ్లు

(మొదటి పేజీ తరువాయి)

'మూడోసారి అధికారంలోకి వచ్చిన తొలి 100 రోజుల్లో ప్రతిపక్షాలు నన్ను అనేకసార్లు ఎగతాళి చేశాయి. ఎంతో అవమానించాయి. అయితే.. ప్రతిపక్షాల అవమానాలకు స్పందించకూడదని నిర్ణయించుకున్నా. 100 రోజుల ప్రభుత్వ ప్రణాళికను పూర్తి చేయడంపైనే దృష్టి సారించచాననని తెలిపారు. దేశాభివృద్ధి కోసం ఎలాంటి అవకాశం వదులుకోలేదు. విదేశాల్లోనూ మన అభివృద్ధి కోసం ప్రయత్నాలు జరిగాయి. ఈ వంద రోజుల్లో రూ. 15 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులు ప్రారంభమయ్యాయి. 3 కోట్ల ఇళ్లు నిర్మిస్తామని హామీ ఇచ్చాం. వేగంగా ఆ పనులు చేపడతాం. గ్రామ, పట్టణ ప్రజల జీవనాన్ని మెరుగుపరచడంపై దృష్టి సారిస్తున్నాం' అని మోదీ పేర్కొన్నారు. ఒకవైపు దేశంలోని ప్రతి పౌరుడు ప్రపంచంలో భారత్‌కు బ్రాండ్ అంబాసిడర్ కావాలని కోరుకుంటుంటే.. మరోవైపు కొంతమంది మాత్రం తప్పుడు పనులు చేస్తూ.. దేశ సమైక్యతపై దాడి చేస్తున్నారని విమర్శించారు. ఈ శతాబ్దం మన దేశానికి బంగారు కాలమని.. వచ్చే 25 ఏళ్లలో భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దుతామని ప్రధాని ధీమా వ్యక్తం చేశారు.

## తెలంగాణలో విద్యావ్యవస్థ రోజురోజుకు పతనం

(మొదటి పేజీ తరువాయి)

చేరుకున్నది. పురుగులు లేని భోజనం కోసం, పాము కాట్లు, ఎలుక కాట్లు లేని వసతి కోసం, కనీస సౌకర్యాల కల్పన కోసం తరగతి గదుల్లో ఉండాల్సిన విద్యార్థులు రో÷–లడెక్కి నిరసనలు తెలియజేస్తున్నారు. ఒకవైపు టీచర్లు లేని కారణంగా బడులు మూతబడుతుంటే, మరోవైపు ప్రభుత్వ బడుల మీద విశ్వాసం సన్నగిల్లడంతో డ్రాపౌట్స్ పెరిగిపోతున్నాయి. మీ ప్రభుత్వ లెక్కలే ఈ వాస్తవాలను చెబుతున్నాయి. ఈ విద్యా సంవత్సరంలో ఒక్క విద్యార్థి లేని పాఠశాలలు 1864 ఉంటే, 30లోపు విద్యార్థులున్న పాఠశాలలు 9,447 ఉన్నాయి. వందలోపు విద్యార్థులు మాత్రమే ఉన్న పాఠశాలలు 9,609. అంటే మీ 9 నెలల మీ పాలనలో మొత్తం 26,287 ప్రభుత్వ పాఠశాలలకు గాను దాదాపు 20వేల పాఠశాలల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. క గురుకులాల పరిస్థితి మరింత అధ్వాన్నంగా మారింది. కేసీఆర్ గారి పాలనలో ఎవరెస్ట్ శిఖరమంత ఖ్యాతి గడించిన గురుకులాలు మీ పాలనలో సమస్యలకు నిలయాలుగా మారాయి. గురుకులాల దుస్థితి గురించి వార్తలు నిత్యకృత్యమైనా మీ ప్రభుత్వానికి పట్టింపులేదు. బిఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదేండ్లలో కృషి చేసి పటిష్టపరిచిన గురుకులాలను మీ ప్రభుత్వం 9 నెలల్లోనే ధ్వంసం చేసింది. సంక్షేమ హాస్టళ్లను, సంక్షోభ హాస్టళ్లుగా మార్చింది. పరిశుభ్రత లోపించి మురుగు, చెత్త చెదారంతో నిండి కంపు కొడుతున్నాయి. పాఠశాల నుంచి కళాశాల వరకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ఇలా ఏ హాస్టల్ చూసినా దుర్భర పరిస్థితులే ఉన్నాయి. కుక్కకాటు, పాముకాటు, ఎలుక కాట్లతో విద్యార్థులు ఆసుపత్రుల పాలవుతున్నారు. ప్రతి రోజూ ఫుడ్ పాయిజన్ కేసులు నమోదవుతున్నాయి. ఈ విద్యాసంవత్సరంలో ఇప్పటి వరకు 715 మందికి పైగా విద్యార్థులు ఆస్పత్రుల పాలు కాగా, 40పైగా మంది ప్రాణాలు కోల్పోయారు. అత్యంత బాధాకరమైన విషయం ఇది. ఇంత జరుగుతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీయం అంటూ పేర్కొన్నారు.

## ఖైరతాబాద్ గణేశుడి నిమజ్జనానికి ఏర్పాట్లు

**హైదరాబాద్, సెప్టెంబర్ 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఖైరతాబాద్ గణేశుడి నిమజ్జనానికి సన్నాహాలు చేస్తున్నారు. ఖైరతాబాద్ వినాయకుడి దగ్గర కర్ర తొలగింపు పనులు ప్రారంభమయ్యాయి. మహాగణపతి దగ్గరకు శోభాయాత్ర ట్రక్కు చేరుకుంది. బడా గణేష్ దగ్గరకు భక్తులకు అనుమతి నిరాకరించడంతో పాటు నాలుగు వైపులా బారికేడ్లనే పోలీసులు ఏర్పాటు చేశారు. దర్శనం నిలిపివేత విషయం తెలియక బడా గణేశుడి దగ్గరకు భారీగా భక్తులు తరలివచ్చారు. అనుమతి లేకపోవడంతో భక్తులు నిరాశగా వెనుతిరుగుతున్నారు. క్రేన్ నంబర్ 4 దగ్గర ఖైరతాబాద్ మహాగణపతి నిమజ్జనం జరుగనుంది. ట్యాంక్‌బండ్ దగ్గర గణేష్ నిమజ్జన కార్యక్రమాలు జరుగుతున్నాయి. హుస్సేన్‌సాగర్ చుట్టూ 31 భారీ క్రేన్లను అధికారులు ఏర్పాటు చేశారు. ఎన్‌టిఆర్ మార్గ్, పీపుల్స్ ప్లాజా, జలవిహార్, బేబీ వాటర్ పాండ్ల వద్ద క్రేన్లను ఏర్పాటు చేశారు.



## అన్నా హజారే పట్ల బాధగా ఉంది

(మొదటి పేజీ తరువాయి)

కూడా దిల్లీ ప్రజలకే ఎక్కువ నష్టం జరిగింది. కొంతవరకు ఆ ప్రభావం దేశ ప్రజలపై కూడా ఉంది. అలాగే అరాచకం, అవినీతి.. ధర్మాలుగా మారతాయని మేం ఎన్నడూ అనుకోలేదు' అని రిజిజు పోస్టు పెట్టారు. హజారే గతంలో మీడియాతో మట్లాడిన వీడియోను కూడా జోడించారు. 'రాజకీయాల్లో చేరొద్దని నేను కేజీవ్రాల్ కు సూచించాను. సామాజిక సేవలోనే విజయం ఉంటుందని చెప్పాను. కానీ ఆయన నా మాట వినలేదు. దిల్లీ మద్యం పాలసీకి సంబంధించిన కేసులో కేజీవ్రాల్‌ను అరెస్టు చేయడం బాధగా ఉంది. ఒకప్పుడు అవినీతిపై పోరాటంలో నా సహచరుడు.. ఇప్పుడు అవినీతి కేసులోనే అరెస్టు కావడం విడ్డూరంగా ఉంది. 'జన్‌లోక్‌పాల్' రాజకీయ ప్రత్యామ్నాయం విఫలం కావడం దురదృష్టకరం. రాజకీయ ఆకాంక్షల వల్లే అవినీతి వ్యతిరేక ఉద్యమం నాశనమైంది' అని కేజీవ్రాల్ అరెస్టు, మద్యపాలసీ గురించి ఆయన వ్యాఖ్యలు చేశారు. మద్యం కుంభకోణం కేసులో అరెస్టయిన కేజీవ్రాల్ ఇటీవలే రెగ్యులర్ బెయిల్‌పై బయటకు వచ్చిన సంగతి తెలిసిందే. ఇంతలోనే సీఎం పదవికి రాజీనామా చేస్తున్నట్లు ఆదివారం సంచలన ప్రకటన చేశారు. ప్రజలు తనకు క్లీన్ సర్టిఫికెట్ ఇచ్చేంత వరకూ ముఖ్యమంత్రి పదవిలో ఉండబోనని స్పష్టం చేశారు. రెండు రోజుల తర్వాత దిగిపోయి.. మధ్యంతర ఎన్నికలకు వెళ్లి ప్రజల్లో తన విశ్వసనీయతను పరీక్షించుకుంటానని ప్రకటించారు. దీంతో ఎన్నికలు జరిగేవరకు కొత్త ముఖ్యమంత్రిగా ఎవరు ఎంపికవుతారనే దానిపై ఆసక్తి నెలకొంది.

## కొత్త రేషన్ కార్డుల అందజేస్తాం: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**హైదరాబాద్, సెప్టెంబర్ 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** కొత్త రేషన్ కార్డులపై ప్రభుత్వం శుభవార్త చెప్పింది. కొత్త రేషన్ కార్డులు, హెల్త్ కార్డులు జారీ చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. దీనికోసం అక్టోబర్ నుంచి దరఖాస్తులు స్వీకరించే కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని వెల్లడించారు.. కాగా, నేడు నాలుగో కేబినెట్ సబ్ కమిటీ సమావేశం జరిగింది. సమావేశంలో . కొత్త రేషన్ కార్డులు, హెల్త్ కార్డులు జారీ అంశంపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. మరోసారి సమావేశం కావాల్సి ఉందని తెలిపారు. గత పదేళ్లలో నామమాత్రంగా రేషన్ కార్డులు ఇచ్చారని అన్నారు.అలాగే.. ఖరీఫ్ నుండి సన్న వడ్లకు క్వింటాల్‌కు 500 రూపాయలు అదనంగా ఇవ్వబోతున్నామని పేర్కొన్నారు. అంతేకాకుండా.. జనవరి నుండి రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం ఇవ్వబోతున్నామని మంత్రి తెలిపారు.మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. పారదర్శకంగా కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలి అనుకుంటున్నామన్నారు. .. గత ప్రభుత్వ హయాంలో 49,476 కార్డులు మాత్రమే ఇచ్చారని తెలిపారు. అవి కూడా బై ఎలక్షన్ ఉన్న నియోజక వర్గాల్లో మాత్రమే ఇచ్చారన్నారు. ఒక సిస్టమేటిక్‌గా ఎక్కడ ఇవ్వలేదని.. తమ ప్రభుత్వ హయాంలో అర్హులైన అందరికి ఇస్తామని తెలిపారు. ఈనెల 21న మరోసారి భేటీ అయి ఓ నిర్ణయం తీసుకుంటామని మంత్రి పొంగులేటి తెలిపారు.

## ప్రపంచ ఫార్మా బ్రాండ్‌గా హైదరాబాద్

### - జీనోమ్ వ్యాలీలో ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు

**హైదరాబాద్, సెప్టెంబర్ 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** హైదరాబాద్ బ్రాండ్‌ను ప్రపంచంలోనే ఒక ఫార్మా కంపెనీల బ్రాండ్‌గా తీర్చిదిద్దుతామని ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. జినోమ్ వ్యాలీలోని పరిశ్రమల ప్రతినిధులతో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 30,40 ఏళ్లుగా కృషి చేస్తున్న ఫార్మా పరిశ్రమలకు మరింత ప్రోత్సాహం, సకల వసతులు కల్పిస్తూ మరిన్ని పెట్టుబడులు వచ్చే విధంగా సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కృషి చేస్తున్నామని చెప్పారు. సోమవారం లారస్ ల్యాబ్స్, కర్క ల్యాబ్స్ సుమారు 300 ఎకరాల్లో రూ.2వేల కోట్లతో వందల మందికి ఉపాధి కల్పించే విధంగా పరిశ్రమలను ప్రారంభించాయన్నారు. ప్రపంచ ఫార్మా దృష్టిని ఆకర్షించేందుకు జినోమ్ వ్యాలీని ప్రపంచస్థాయి ప్రమాణాలతో తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. ఫార్మా రంగంలో పెట్టుబడులకు స్వర్గధామంలా తయారు చేసి ఉపాధి అవకాశాలు, రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. అందుకే, ఫార్మా కంపెనీల దిగ్గజాలతో మరిన్ని పెట్టుబడులు రాబట్టే విషయమై చర్చించామన్నారు. ఈ సమావేశంలో టీజీఐఐసీ ఛైర్మన్ నిర్మలా జయప్రకాశ్‌రెడ్డి, ఎండీ విష్ణువర్ధన్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు, పలు ఫార్మా కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.



# ఘనంగా గణేష్ నిమజ్జన వేడుకలు




**పరకాల, సెప్టెంబర్ 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** పరకాల పట్టణంలో వినాయక నిమజ్జన వేడుకల మహోత్స వాలు సంబరాలు అంబరాన్ని అంటాయి. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, డీజే, కోలాటంతో భారీగా గణనాధుడిని ప్రత్యేక వాహనాలో ఊరేగించారు. గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చివరి రోజైనా సోమవారం పరకాల పట్టణంలోని 11వ వార్డు కాలనీలో విఘ్నేశ్వరుని మండపం వద్ద గణనాధుని ప్రత్యేక పూజల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి పాల్గొని గణనాధుని ఆశీస్సులు అందుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ రాజిరెడ్డి గణనాధుని ఆశీర్వాదం అందుకున్న పులిహోర ప్రసాదాన్ని భక్తులకు పంపిణీ చేశారు. అనంతరం జరిగిన లడ్డు వేలం పాట కార్యక్రమానికి చైర్మన్ రాజిరెడ్డి తో పాటు మైనారిటీ సెల్ మాజీ అధ్యక్షులు మహమ్మద్ అలీ పాల్గొని పులిహోర, లడ్డు ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. కుల మతాలకతీతంగా జరిగే ఇలాంటి కార్యక్రమానికి మతాలతీతంగా ముందుకు రావాలని, మనమందరం భారతీయులం అని స్ఫూర్తి నింపేలా ఐక్యత ఐకమత్యంతో, సోదర భావంతో మెలగాలని అలీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో 11వ వార్డు గణపతి మండల నిర్వాహకులు, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# శాంతియుత వాతావరణంలో వినాయక నిమజ్జన ఏర్పాట్లు



**ములుగు జిల్లా, సెప్టెంబర్ 16(పిసిడబ్ల్యూ న్యూస్):** ములుగు జిల్లా గోవిందరావుపేట మండల కేంద్రంలోని చల్వాయి గ్రామపంచాయతీ పరిధిలో గల గౌరారం చెరువులో వినాయక నిమజ్జనం కోసం ఏర్పాటు చేయడం జరిగింది యొక్క ఏర్పాట్లు శాంతియుతంగా ప్రశాంతమైన వాతావరణంలో నిమజ్జనం జరిగే విధంగా పస్రా ఎస్సై కమలాకర్ గారు ముందుగానే మండల పరిధిలోని వినాయక నవరాత్రి మండపాలు ఏర్పాటు చేసిన నిర్వాహకులు కమిటీ సభ్యులతోని అవగాహన సదస్సు ఏర్పాటు చేసి ఏ టైం నుండి ఏ టైం వరకు నిమజ్జనం చేయాలో వారికి అవగాహన కల్పించడం జరిగింది. అదేవిధంగా మండప నిర్వహకులు కమిటీ సభ్యులు యొక్క నిమజ్జనానికి సహకరిస్తూ శాంతియుత వాతావరణంలో నిమజ్జనం జరుగుతుంది అని చెప్పి వారు చెప్పడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో ఎంపీడీవో జవహర్ రెడ్డి దగ్గరుండి పర్యవేక్షించడం జరుగుతుంది మరియు ఎంపీవో శరత్ మరియు ఇరిగేషన్ ఏఈ ఉపేందర్ రెడ్డి మరియు గ్రామపంచాయతీ కార్యదర్శి సిహెచ్ భారతి గ్రామపంచాయతీ సిబ్బంది మరియు గజ ఈత వాళ్లు మరియు పోలీస్ సిబ్బంది మరియు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా శాంతియుతంగా నిమజ్జనం జరిగే విధంగా ఒక్కొక్క విగ్రహంతో పాటు ఇద్దరిని చెరువులోకి పంపించడం జరుగుతుంది ఇలాగ చేయడం వల్ల ప్రమాదాలు జరగకుండా శాంతియుతంగా నిమజ్జనం జరిగే అవకాశాలు ఉన్నాయని చెప్పి ముందుగానే ఎస్సై కమలాకర్ అవగాహన సదస్సులు ఏర్పాటు చేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో ముఖ్యంగా గజ ఈత వాళ్లు విగ్రహాలను మండప నిర్వహకులు తీసుకొచ్చిన వాహనం నుండి నేరుగా వారే దించి నీటిలో అనగా చెరువులో తీసుకొని వెళ్లి వారు నిమజ్జనం చేయడం జరుగుతుంది వీరికి ముందుగానే శిక్షణ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో 8 మంది గజహితవాళ్ళు పాల్గొనడం జరిగింది మరియు ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మాజీ ఉపసర్పంచ్ తేళ్ల హరి ప్రసాద్ చిక్కుళ్ళ వెంకటేష్ మరియు ప్రజా ప్రతినిధులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# తెలంగాణ రాష్ట్ర SJFICRC వర్కింగ్ ప్రెసిడెంట్ రంగా శ్రీనివాస్‌కి నంది జాతీయ గౌరవ పురస్కారాలు

**మేడ్చల్ మల్కాజ్గిరి, సెప్టెంబర్ 16(పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** సామాజిక న్యాయ మండలి ...సోషల్ జస్టిస్ ఫర్ ఇంటర్నేషనల్ సివిల్ రైట్స్ కౌన్సిల్ మరియు నేషనల్ ఆంటీ క్రైమ్ అండ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ..తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రంగా శ్రీనివాస్ గౌడ్ గారికి నేషనల్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా న్యూఢిల్లీ వారి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్,, విజయవాడలో తెలంగాణ,, హైదరాబాద్,, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాంధీనగర్ కి చెందిన రంగా శ్రీనివాస్ గౌడ్‌కి " తెలుగు వెలుగు" నంది అవార్డు జాతీయ గౌరవ పురస్కారం అందజేశారు. ఈ సందర్భంగా పత్రిక ప్రకటన ద్వారా మాట్లాడుతూజాతీయ పురస్కారంతో నాకు మరింత బాధ్యతలు పెరిగిందని. సామాజిక న్యాయం మండలి ద్వారా స్వచ్ఛందంగా సేవలు అందించడానికి నా వంతు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో నేషనల్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఆఫ్ కార్య నిర్వాకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సామాజిక న్యాయమండలి SJFICRC సభ్యులందరూ సంతోషం వ్యక్తం చేస్తూ .. తెలంగాణ రాష్ట్రం వర్కింగ్ ప్రెసిడెంట్‌రంగా శ్రీనివాస్ గౌడ్ గారికి నంది అవార్డు జాతీయ గౌరవ పురస్కారం అందుకోవడం జరిగినది. సామాజిక న్యాయమండలి కి అరుదైన గౌరవం దక్కింది అన్నారు.



# మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు, టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు




**హనుమకొండ ప్రతినిధి: సెప్టెంబర్ 16 (పీసీడబ్ల్యూ న్యూస్):** ఐనవోలు మండల పరిధిలోని నందనం గ్రామానికి చెందిన ఐనవోలు మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు యాకరా సాంబయ్య తండ్రి యాకారా ఐలయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా.., సోమవారం వర్ధన్నపేట విశ్రాంత ఐపీఎస్ అధికారి, ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఈ విషయం తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి ఐలయ్య చిత్రపటానికి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఎమ్మెల్యే వెంట గ్రామ పార్టీ అధ్యక్షుడు బండి సంపత్ గౌడ్ మాజీ ఎంపీటీసీ జెట్టబోయిన రాజు, నాయకులు పోలేపల్లె బుచ్చిరెడ్డి, జున్నపురెడ్డి రుగ్వేద్ రెడ్డి, బొమ్మేని రాకేష్ రెడ్డి మరియు మండల, గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# దళితులకు 50 సంవత్సరాలకే ఫించన్ ఇవ్వాలి

- AYS రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య



**చిట్యాల, సెప్టెంబర్ 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** భారత దేశం లోని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దళితులు అన్ని రకాలుగా వెనుకబడి ఉన్నారని వారికి 50 సంవత్సరాలు నిండిన వారికి వృద్ధాప్య ఫించన్ ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. జయశంకర్ జిల్లా చిట్యాల మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు సరిగొమ్ముల రాజేందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మల్లయ్య మాట్లాడుతూ.... దళితులు అభివృద్ధి చెందక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. గత ప్రభుత్వం ఇతర కులాలకు 50 సంవత్సరాలు నిండిన వారికి పించన్లు ఇచ్చిందని తెలిపారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి గుర్రపు రాజేందర్ టేకుమట్ల మండల అధ్యక్షుడు అరకొండ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా సాగిన శ్రీ వెంకటేశ్వర కాలనీ గణేష్ నవరాత్రోత్సవాలు..



**కరీంనగర్ జిల్లా, సెప్టెంబర్ 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** కనుల పండుగ సాగిన గణపతి పూజా కార్యక్రమాలు, ,అన్నప్రసాద వితరణ, మహా నైవేద్యం, కుంకుమ పూజ , మహా దీపోత్సవం, కోలాట కార్యక్రమాలు...కరీంనగర్ నగరపాలక సంస్థ 8వ డివిజన్ అలుగునూర్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో గల శ్రీరామ సాయి, శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో శ్రీ గణనాధుని నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తొమ్మిది రోజులపాటు వినాయకుడి నవరాత్రి ఉత్సవ కార్యక్రమాలు కన్నుల పండుగ కొనసాగాయి. ఆలయ ప్రధాన అర్చకులు తిరునగిరి చక్రధర స్వామి సహాయ అర్చకులు విష్ణువర్ధన్ స్వామి గార్ల ఆధ్వర్యంలో ప్రతిరోజు నిత్య పూజ కార్యక్రమాలు , కుంకుమార్చన , అన్న ప్రసాద వితరణ ,108 రకాల తో మహా నైవేద్యం, ప్రతిరోజు మహిళల దాండియా , కోలాట కార్యక్రమాలతో నవరాత్రి ఉత్సవాలను కాలనీవాసులు పండుగలా నిర్వహించారు. సోమవారం జరిగిన వినాయక నిమజ్జన కార్యక్రమం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి లడ్డు , కలశం వేలంపాటను చేపట్టారు. అనంతరం వినాయక నవరత్రోత్సవాలకు సహకరించిన దాతలు బూట్ల రాజేంద్రప్రసాద్ , కార్పొరేటర్ సల్ల శారద రవీందర్, పసుల రాములు, కాల్వ మల్లేశం , దుర్శెట్టి సంపత్ తదితరులను యూత్ సభ్యులు ఈ సందర్భంగా శాలువాతో సన్మానించారు. అనంతరం జరిగిన వినాయక శోభాయాత్ర మహోత్సవానికి కాలనీవాసులు, భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా యువకుల, మహిళల నృత్యాలు, పిల్లల ఆటపాటలతో , వినాయక దైవ నామస్మరణతో కాలనీ ప్రాంతం మార్మోగింది. నవరత్రోత్సవాల కార్యక్రమంలో శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయ కమిటీ బాధ్యులు, శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి యూత్ అసోసియేషన్ బాధ్యులు చిందం నరసయ్య , సల్ల రాజయ్య, ఐతం వెంకన్న, మల్లేశం, గడప శేఖర్, బూట్ల కర్ణాకర్, రాజేందర్ , సుధాకర్ రెడ్డి , రాజి రెడ్డి, శ్రీనివాస్, మృత్యుంజయం, బండి కుమార్, మొగిలి , చిందమ్ అంజి, సాయి, సంతోష్, అక్షయ్, గణేష్, అనుమట్ల ప్రశాంత్, కొత్తూరు శ్రీనివాస్, జంగపల్లి వినయ్, మనోహర్, సాయి నిఖిత్, నాగ రాజు, సాయి వంశీ, సాయి , రామ్ చరణ్ తదితరులతోపాటు కాలనీవాసులు భక్తులు పాల్గొన్నారు.



# తెలంగాణకు యువ నటుడు విశ్వక్ సేన్ రూ.10 లక్షలు విరాళం



**హనుమకొండ ప్రతినిధి, సెప్టెంబర్ 16(పిసిడబ్ల్యూ న్యూస్):** వరద బాధితుల సహాయార్థం పలువురు సినీ ప్రముఖులు ముఖ్య మంత్రి సహాయ నిధికి విరాళాలు అందించారు. సోమవారం జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రిని కలిసి యువ నటుడు విశ్వక్ సేన్ రూ. 10లక్షల రూపాయల విరాళం చెక్కును సీఎం రేవంత్ రెడ్డికి, వరంగల్ ఎంపీ డాక్టర్ కావ్యకు అందజేశారు.

# ఘనంగా వినాయక నిమజ్జనం మహోత్సవం



**పరకాల, సెప్టెంబర్ 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** పరకాల పట్టణంలోని పిట్ట వాడలో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుడికి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా చివరి రోజు అయిన వినాయక నిమజ్జనాన్ని భక్తులు ఘనంగా నిర్వహించి తొమ్మిది రోజులపాటు ప్రత్యేక పూజలతో సందడి నెలకొనగా భక్తులు కోలాటాలు, డప్పు వాయిద్యాలతో భారీగా ఊరేగింపు కొనసాగింది. గణనాథుడికి భక్తులు ఘనంగా వీడ్కోలు పలికారు భక్తులు, మహిళలు కోలాటాలు బోనాలతో ఊరేగింపులో సందడి చేశారు ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం నాయకులు పిట్ట రవీందర్, రఘు, రమణ, కిషోర్,సునీల్, రాజమౌళి,మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గంగమ్మ ఒడిలోకి గణపయ్య



**టేకుమట్ల 16, (పిసీడబ్ల్యూ న్యూస్):** టేకుమట్ల మండలంలో పలు గ్రామాలలో ఎంతో వైభవంగా ఏర్పాటు చేసిన విగ్నేశ్వరినికి నవరాత్రుల ఘనంగా ఉత్సవాలు జరిపించి సోమవారం భక్తులు అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో, భక్తి గీతాలాపనలో గంగమ్మ ఒడిలోకి గణపయ్యను నిమజ్జనం చేశారు.. ఈ యొక్క కార్యక్రమంలో గర్మిల్లపెల్లి రామాలయం కమిటీ చైర్మన్ సలిగంటి సంపత్, టేకుమట్ల కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దాసరపు సదానందం, తదితరులు పాల్గొన్నారు.

# జమిలి ఎన్నికల నిర్వహణ అసాధ్యం

**- మాజీ మంత్రి చిదంబరం వ్యాఖ్య**

**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** జమిలి ఎన్నికలు అసాధ్యమని, ఇప్పుడున్న పరిస్థితుల్లో సాధ్యం కావని మాజీకేందరమంత్రి చిదంబరం వ్యాఖ్యానించారు. మూడోసారి కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోదీ సారథ్యంలోని ఎన్డీయే ప్రభుత్వ హయాంలోనే 'జమిలి' ఎన్నికలు మొదలవుతాయంటూ జరుగుతున్న ప్రచారంపై కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ కేంద్ర మంత్రి పి.చిదంబరం కీలక వ్యాఖ్యలు చేశారు. ఇప్పట్లో 'ఒకే దేశం ఒకే ఎన్నికల' అమలు అసాధ్యమని మీడియాతో మాట్లాడుతూ చెప్పారు. ప్రస్తుత రాజ్యాంగ ప్రకారం దేశంలో జమిలి ఎన్నికలు నిర్వహించా లంటే కనీసం ఐదు సవరణలైనా చేయాల్సి ఉంటుందని చిదంబరం అన్నారు. రాజ్యాంగ సవరణలను లోక్‌సభలో కానీ, రాజ్యసభలో కానీ ప్రవేశపెట్టేందుకు తగినంత సంఖ్యాబలం మోదీ వద్ద లేదని అన్నారు. 'ఒకే దేశం ఒకే ఎన్నికలు' ప్రతిపాదనను ఇండియా కూటమి పూర్తిగా వ్యతిరేకిస్తుందని చెప్పారు. ఒకే దేశం ఒకే ఎన్నికలు' ప్రతిపాదన బీజేపీ లోక్‌సభ ఎన్నికల మేనిఫెస్టోలో కీలకంగా ఉంది. గత నెల స్వాతంత్య్ర దినోత్సవ ప్రసంగంలోనూ ప్రధానమంత్రి మోదీ ఈ అంశాన్ని ప్రస్తావించారు. తరచు జరిగే ఎన్నికలు దేశ ప్రగతికి అవరోధ మవుతాయని అన్నారు. జమిలి ఎన్నికలు ఇప్పటి అవసరమని స్పష్టం చేశారు.



## గణేష్ నిమజ్జన శుభాకాంక్షలు తెలిపిన టిపిసిసి రాష్ట్రకార్యదర్శి



**కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** తొమ్మిది రోజులపాటు భక్తిశ్రద్ధలతో పూజలు అందుకుంటున్న గణనాథులు గంగమ్మ ఒడిలోకి చేరుకుంటున్న సందర్భంగా గణేష్ నిమజ్జన శోభాయాత్ర ప్రశాంతంగా అంగరంగ వైభవంగా జరగాలని కోరుకుంటూ అందరికీ గణేష్ నిమజ్జన శుభాకాంక్షలు అని వైద్యుల అంజన్ కుమార్ రాష్ట్ర కార్యదర్శి టి పి సి సి తెలిపారు.

## మొహమ్మద్ ప్రవక్త పుట్టిన దినం సందర్భంగా ముస్లిం యువకుల రక్తదాన శిబిరం...



**మహబూబ్నగర్, సెప్టెంబర్ 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పుట్టిన రోజు సందర్భంగా ఈ రోజు అల్ మాస్ ఫంక్షన్ హాల్ మహబూబ్నగర్ యందు "టీమ్ సోషల్ వర్కర్స్"ముస్లిం యువకులు ఏర్పాటు చేసిన రక్త దాన శిబిరం లో పాల్గొనడం జరిగింది దాదాపు 300 ముస్లిం యువకులు రక్త దానం చేశారు షేక్ ఫరూక్ హుస్సేన్ వీటిని రెడ్ క్రాస్ సొసైటీ కి ఇచ్చారు.

## ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్‌ను పరామర్శ



**కురవి, సెప్టెంబర్16 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ గత మూడు రోజులుగా వైరల్ ఫీవర్ తో తీవ్ర అస్వస్థత గురికాగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కామ సంజీవరావు వారిని కలిసి పరామర్శించి త్వరగా కోలుని, నియోజకవర్గ ప్రజలకు అందుబాటులోకి రావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకులు ఇనుగుర్తి సుధాకర్,మాజీ సర్పంచ్ దేవయ్య, ప్రతాపని పుల్లయ్య ఉన్నారు.

## జాతీయ నంది పురస్కారం అందుకున్న నిర్మాణ శిల్పి మాస్కె హనుమనంతరావు

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,సెప్టెంబర్ 16,(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలుగు వెలుగు నంది జాతీయ పూరిస్కార, సన్మాన కార్యక్రమం 2024, తెలుగు వెలుగు సాహితి వేదిక ఆధ్వర్యంలో బలోత్సవ భవన్ విజయవాడలో ఆదివారం నాడు అంగరంగ వైభవంగా జరిగింది, ఈ జాతీయ నంది అవార్డు కు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కీసర మండలం దమ్మాయిగూడ మున్సిపాలిటీ నల్గొవ వార్డుకు చెందిన మాస్కె హనుమంతరావు నిర్మాణ శిల్పి కళారంగంలో విశిష్టమైన కృషి చేసినందుకు ఆయనను అవార్డు సెలక్షన్ కమిటీ సెలక్ట్ చేసి ఆయనకు జాతీయ నంది అవార్డు ను ప్రదానం చేశారు.




# 18 రోజుల సమ్మెను నీరు కార్చింది మీరు కదా...

- మీరా సింగరేణి కాంట్రాక్టు కార్మికుల గురించి మాట్లాడేది...
- మహిళా కాంట్రాక్టు కార్మికులపై కపట ప్రేమ కురిపిస్తున్న నాయకులు ఇటీవల ఘటనలు వారి నిజస్వరూపం ఏంటో బయటపడ్డాయి
- అనుభవం లేని నాయకులు ఎవరో కాంట్రాక్ట్ కార్మికులకు బాగా తెలుసు, కాంట్రాక్ట్ కార్మికుల పక్షాన ఉండేది ఎవరో యాజమాన్యం పక్షాన నిలబడేది ఎవరో కాంట్రాక్ట్ కార్మికులంతా గమనిస్తున్నారు
- ఏనాడైనా కాంట్రాక్ట్ కార్మికుల గురించి పోరాటం చేసిన చరిత్ర ఉందా..?
- 25 సంవత్సరాలుగా పోరాడుతున్న కాంట్రాక్ట్ కార్మికుల విషయంలో మీరు చేసింది ఏమిటో?



**రామగుండం, సెప్టెంబర్ 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాల పెంపు కొరకై ఇతర సమస్యల సాధనకై గత 25 సంవత్సరాలుగా ఐ ఎఫ్ టి యు నాయకత్వంలో అనేక ఉద్యమాలు సమ్మెలు పోరాటాలు నిర్వహించారు. ఇది అందరికీ తెలిసిన విషయమే. కానీ ఇన్నాళ్లు కళ్ళు ఉండి చెవులు ఉండి మూసుకొని వినపడకుండా ఉన్నా కొద్దిమంది అనుభవం లేని నాయకులు నిన్న చేసిన వ్యాఖ్యల పట్ల తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తం చేస్తున్నాం. మహిళా కార్మికులకు మెడికల్ టెస్టుల పేరిట సింగరేణి యాజమాన్యం అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నదనే విషయాన్ని మేము చెప్పాను. దానిపై పోరాటం చేస్తామని ప్రకటించాం. దీనికి సమాధానం ఇవ్వాల్సిన సింగరేణి యాజమాన్యం వారికి అనుకూలమైన సంఘం చేత కారు కూతలు కూయిస్తున్నది. సమాధానం ఇవ్వాల్సిన యాజమాన్యం ఆ పాత్ర పోషించకుండా వారి అనుకూల సంఘం చేత విమర్శలు చేయిస్తున్నది. 18 రోజులపాటు సింగరేణి కాంట్రాక్టు కార్మికులంతా ఐక్యంగా కొనసాగిస్తున్న సమ్మెను నీరుగార్చి యాజమాన్యంతో వంత పాడి సమ్మెను విరమించేదాకా కదలకుండా కూర్చుని సమ్మెకు ద్రోహం చేసింది ఎవరో కార్మిక వర్గానికి బాగా తెలుసు. కార్మిక వర్గ ప్రతిఘటనను ఎదుర్కొన్న నాయకులు కూడా ఈనాడు పోరాటం గురించి సమ్మెల గురించి మాట్లాడుతున్న దుస్థితి ఉన్నది. మెడికల్ టెస్టులు నిర్వహించకుండా యాజమాన్యంతో మాట్లాడాం అని చెప్పుకునే నాయకులు సాధారణ టెస్టులు మాత్రమే చేస్తున్నారంటూ సన్నాయి నొక్కులు కాకుండా అసలు టెస్టులు ఎందుకోసమో ఎవరికోసమో ఎవరి ప్రయోజనం కోసం యాజమాన్యాన్ని నిలదీయాలి. అయినా మహిళా కాంట్రాక్టు కార్మికుల పై కపట ప్రేమ కురిపిస్తున్న నాయకుల నిజస్వరూపం మహిళలకు ఇచ్చే గౌరవం ఇటీవల ఘటనలలో బయటపడ్డది. కాంట్రాక్ట్ కార్మికులకు ఎవరిని నమ్మాలో ఎవరిని నమ్మకూడదు అనే విషయం చాలా స్పష్టంగా తెలుసు. ఐక్య పోరాటాలకు తూట్లు పొడిచే మీరు, ఐక్య పోరాటాలను విచ్ఛిన్నం చేసే మీరు, ఐక్య పోరాటాలంటేనే ఆమడ దూరంలో ఉండే మీరు జాయింట్ యాక్షన్ కమిటీ ల గురించి మాట్లాడమా? ఇలాంటి చౌకబారు ఆరోపణలు చేస్తే కార్మిక వర్గం ప్రతిఘటించక తప్పదు అనే విషయాన్ని తెలియజేస్తున్నాం కాంట్రాక్టు కార్మికులంతా ఐక్యంగా సింగరేణి యాజమాన్యం కుటిల బుద్ధితో చేస్తున్న మెడికల్ టెస్ట చర్యను వ్యతిరేకించాలని తెప్పికొట్టే విధంగా పోరాడాలని విజ్ఞప్తి చేస్తున్నాం పిలుపు ఇస్తున్నాం.

## ప్రవక్త చూపిన బాటలో ప్రతి ఒక్కరూ నడవాలి

- ముస్లిం సమాజానికి మౌలాన నూరిమియా పిలుపు
- రాజీవ్ చౌక్‌లో సున్నీ మర్కజీ మీలాద్ కమిటీ ఆధ్యాత్మిక సదస్సు విజయవంతం





**కరీంనగర్, సెప్టెంబర్ 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** మహమ్మద్ ప్రవక్త జీవితం యావత్తు మానవజాతికి అనుసరణీయమని, ప్రవక్త సూచించిన బాటలో ప్రతి ఒక్కరు నడవాలని మౌలానా నూరిమియా మురాదా బాది, ముస్లిం సమాజానికి పిలుపునిచ్చారు. నగరంలోని రాజీవ్ చౌక్ లో సున్నీ మర్కజి మిలాద్ కమిటీ అధ్యక్షుడు హాఫిజ్ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రి అధ్యక్షతన జరిగిన ఈద్ మీలాదున్నబీ ఆధ్యాత్మిక సదస్సు విజయవంతమైంది. మహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా, రబివుల్ అవ్వల్ మాసం సందర్భంగా నిర్వహించిన ఆధ్యాత్మిక బహిరంగ సభలో మౌలానా నూరిమియా మాట్లాడుతూ వారసత్వంగా మహమ్మద్ ప్రవక్త జీవితాన్ని భవిష్యత్తు తరాలకు చెప్పాల్సిన బాధ్యత ప్రతి ముస్లింపై ఉన్నదని చెప్పారు. నేటి కంప్యూటర్, స్మార్ట్ ఫోన్ యుగంలో యువత, విద్యార్థులు పెడదారిన పట్టకుండా, చెడు వ్యసనాల బారిన పడకుండా మహమ్మద్ ప్రవక్త జీవిత సూత్రాలు చెప్పారని, వాటిని కుల, మతాలకు అతీతంగా తెలియజేయాల్సిన అవసరం ఖచ్చితంగా ఉందన్నారు. ఈ ఆధ్యాత్మిక సదస్సుకు దాదాపు 1000 కి పైచిలుకు ముస్లింలు హాజరై విజయవంతం చేశారు. సదస్సుకు హాజరై విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి హాఫీజ్ యూసుఫ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జామియా మస్జిద్ అధ్యక్షుడు సయ్యద్ షా యూసఫోద్దీన్ ఖాద్రి రియాజ్, మౌలానా ఖయ్యుం జియాయి, మౌలానా అబుల్ కలాం మిస్బాహి, అయ్యుబ్ ఖాన్, హబీబ్ ఖాద్రి, అబ్బాస్, యూసుఫ్ బేగ్, సయ్యద్ మునీరుద్దీన్ ఖాద్రి, సలావుద్దీన్, ఉమర్ ఖాద్రి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రెస్‌అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డికి వినతి

- మహబూబాద్ టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు చిత్తనూరి శ్రీనివాస్



**మహబూబాబాద్ జిల్లా, సెప్టెంబర్16:(పిసిడబ్ల్యూ న్యూస్):** ఏజెన్సీ మండలాల జర్నలిస్ట్ ల ఇంటిస్థలాల, పక్కాగృహాల సమస్యను పరిష్కరించాలని, జిల్లాలోని 18మండలాల్లో జర్నలిస్ట్ లకు ఇంటిస్థలాలు ఇవ్వాలని కోరుతూ తెలంగాణ ప్రెస్ అకాడమీచైర్మన్ శ్రీనివాస్ రెడ్డి కి, రాష్ట్రఅధ్యక్షులు విరాహత్ అలీ తో కలిసి వినతిపత్రం సమర్పించిన టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్, జిల్లాప్రధానకార్యదర్శి గాడిపల్లి శ్రీహరి, రాష్ట్రకౌన్సిల్ సభ్యులు గందసిరి రవిలు పాల్గొన్నారు.

## ప్రవక్త బోధనలు యావత్ మానవాళికి దిక్సూచి

- మిలాద్-ఉన్-నబీని ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకోవాలి
- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు
- ముస్లిం సోదరులకు మిలాద్-ఉన్- నబీ శుభాకాంక్షలు



**కరీంనగర్, సెప్టెంబర్ 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** శాంతి, కరుణ, సోదరభావాన్ని చాటి చెప్పే మహమ్మద్ ప్రవక్త గారి బోధనలు యావత్ మానవాళికి దిక్సూచి లాంటివని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. సోమవారం మహమ్మద్ ప్రవక్త జన్మదినమైన మిలాద్-ఉన్-నబీ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులు, సోదరీ మణులందరికీ వెలి చాల రాజేందర్ రావు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వెలిచాల రాజేందర్ రావు మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త బోధించిన సబ్ర్ (సహనం), సిద్క్ (సత్యనిష్ట), తహారత్ (పవిత్రత), జకాత్ (సహాయం) రహ్మ (దయ) అనే పంచ సూత్రాలు మానవీయ జీవితానికి బాటలు వేస్తాయని పేర్కొన్నారు. ప్రతీ ముస్లీం సోదరుడు ఆ ప్రవక్త ప్రవచించిన సన్మార్గాలను పాటిస్తూ, పవిత్ర మిలాద్-ఉన్-నబీ పండగను ఇంటింటా భక్తిశ్రద్ధల మధ్య, ఆనందో త్సవాలతో జరుపుకోవాలని ఆయన సూచించారు. ప్రవక్త చెప్పిన శాంతి మార్గమే ప్రతి ఒక్కరికీ ఆచరణీయమని, అందుకు అనుగుణంగా ముందుకెళ్లాలని వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు.

## ప్రజల్లో శాస్త్రీయ దృక్పథం లేకపోవడం వల్లనే చేతబడి నెపంతో హత్యలు

- సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ (SSF) చార్వాక, నేషనల్ కోఆర్డినేటర్,





**కొత్తగూడెం,సెప్టెంబర్ 16(పిసిడబ్ల్యూ న్యూస్):** ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని సుక్మా జిల్లాలో 15/09/2024 ఆదివారం నాడు దారుణ ఘటన చోటు చేసుకున్నది. చేతబడి చేస్తున్నారన్న అనుమానంతో ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురిని గ్రామస్తులు కర్రలతో కొట్టి చంపారు. మృతుల్లో ముగ్గురు మహిళలు ఉన్నారు. ఈ ఘటన మురళీగూడ సమీపంలోని ఇట్కల్ గ్రామంలో జరిగింది. గ్రామానికి చెందిన ఓ కుటుంబం చేతబడి చేస్తున్నట్లుగా అనుమానించిన గ్రామస్తులు ఒక్కసారిగా ఆగ్రహించి దారుణానికి పాల్పడ్డారు. హత్య కేసులో పోలీసులు ఐదుగురిని అరెస్టు చేశారు.గ్రామానికి చెందిన ఓ కుటుంబం చేతబడి చేయడంతో తమ కుటుంబ సభ్యుడు ఒకరు అనారోగ్యానికి గురయ్యారని కుటుంబ సభ్యులు మరియు గ్రామస్తులు ఒక్కసారిగా కర్రలతో దాడి చేయడంతో ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు చనిపోయారు. ఈ విషయాన్ని జిల్లా ఎస్పీ చౌహాన్ కిరణ్ గంగారాం సైతం ధ్రువీకరించారు. సాంకేతిక విప్లవం ఒకవైపు, మరోవైపు విజ్ఞాన శాస్త్రం ఎంతో ముందుకు దూసుకు వెళ్తున్న తరుణంలో ఇటువంటి ఘటనలు దేశవ్యాప్తంగా ఏదో ఒక మూలన జరగడం ఆధునిక సమాజాన్ని ఆటవిక సమాజం వైపు నడిపిస్తుందని అన్నారు. మూఢనమ్మకాల పేరుతో మంత్రాలు( మరియు చేతబడి చేస్తున్నారని నెపంతో ప్రతి ఏటా దేశవ్యాప్తంగా 50 వేలకు పైగా భౌతిక దాడులు జరుగుతున్నాయని అన్నారు. మూఢనమ్మకాల నిర్మూలన కోసం కేంద్రం దేశవ్యాప్తంగా మూఢనమ్మకాల నిర్మూలన చట్టాన్ని తీసుకువచ్చి లోక్ సభలో ఆమోదింపజేసి వెంటనే కఠినంగా అమలు చేయడంతో పాటు, ప్రజల్లో శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చేందుకు మూఢనమ్మకాల నిర్మూలన సభలు ప్రతి గ్రామంలో మరియు ప్రతి పట్టణాల్లో జరిపి విజ్ఞాన శాస్త్ర ఫలాలను శాస్త్రీయంగా ప్రజలకు వివరించడం ద్వారా మూఢనమ్మకాల నిర్మూలన సాధ్యమవుతుందన్నారు. మూఢనమ్మకాలను నిర్మూలించి శాస్త్రీయ సమసమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్ని వర్గాల ప్రజలు శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవాలని "చార్వాక" పిలుపునిచ్చారు.

## అనాథలకు చేయూతనందిస్తున్న రఘు అభినందనీయుడు

- సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి

**కురవి, సెప్టెంబర్ 16: (పిసిడబ్ల్యూ న్యూస్):** అండదండలు ఆసరా లేని అనాథలకు దాతల సహాయముతో చేయూతనందిస్తున్నగంగనబోయిన రఘు అభినందనీయుడని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి అన్నారు. కురవి గ్రామానికి చెందిన సామాజిక సేవ తత్పరుడు గంగరబోయిన రఘును సిపిఐ పార్టీ శాలువతో ఘనంగా సన్మానించి ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ మండల కేంద్రానికి చెందిన గంగరబోయిన రఘు తన ఇంస్టాగ్రామ్ లో ఉన్న ఫాలోవర్స్ తో, అనాదల, వికలాంగుల పరిస్థితిని వివరించి వారి సహాయ సహకారాలతో పెద్ద ఎత్తున ఆర్థిక సాయం,వీల్ చైర్లను పంపిణీ చేయడంతో పాటు, భారీ వర్షాలతో అతలాకుతలమైన ప్రజలకు నిత్యవసర సరుకులను పంపిణీ చేయడం లాంటి ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలను తను ఒక్కడే నిర్వర్తించడం, తను పేదరికంలో ఉన్నా తన పరిచయాలను తనకు వాడుకోకుండా పదిమందికి సహాయం చేయాలని పెద్ద మనసుతో చేయూతనిస్తూ కార్యక్రమాలు నిర్వహించడం నిజంగా అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న బుర్ర సమ్మయ్య తురక రమేష్ దూది కట్ల సారయ్య బుడమ వెంకన్న తదితరులు పాల్గొన్నారు



# జన వికాస సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం...



**జమ్మికుంట, సెప్టెంబర్ 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామంలో జన వికాస సంస్థ ఆధ్వర్యంలో లక్ష్మీ నరసింహ హాస్పిటల్ హనుమకొండ సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జమ్మికుంట బాలవికాస సంస్థ సెంటర్ మేనేజర్



పబ్బు సలోచన మాట్లాడుతూ ఉచిత వైద్య పరీక్షలు చేసి వైద్యం అందించడం సంతోషకరం అని అన్నారు. సీజనల్ వచ్చే వ్యాధుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని చుట్టూ ఉన్న పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని నిలువ మురికి గుంటల్లో నిల్వ ఉంచరాదని అన్నారు. దీనితో దోమల వల్ల వచ్చే జబ్బుల గురించి సరైన అవగాహన ప్రజలలో వచ్చినప్పుడే ఆరోగ్యం బాగ పడుతుంది అని అన్నారు. సోమవారం కొరపల్లి గ్రామంలో జన వికాస సంస్థ ఆధ్వర్యంలో శిబిరంలో 165 మందికి పైగా వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిని చేస్తారు ఇందులో వైద్య సిబ్బంది డాక్టర్ నిక్కాత్, సుభాష్,పాషా, కృష్ణవేణి, కార్యదర్శి టి. రామారావు, కోఆర్డినేటర్స్ కే.సుమలత ఎ.స్వాతి పాల్గొన్నారు.

# బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే నిజాం పాలన నుండి విముక్తి కల్పించిన సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తం

**- ప్రశాంతంగా గణేశ్ నిమజ్జనం జరుపుకోవాలని విజప్తి: కేంద్ర మంత్రి బండి**



**కరీంనగర్, సెప్టెంబర్ 16(పిసిడబ్ల్యూ న్యూస్):** "తెలంగాణ ప్రజా పాలన దేనికోసం? ఎవరికి భయపడి 'తెలంగాణ విమోచన దినోత్సవం' పేరుతో అధికారికంగా ఎందుకు ఉత్సవాలు నిర్వహించడం లేదు? పేరు మార్చి తెలంగాణ చరిత్రనే కనుమరుగు చేస్తున్నరు. నిజాంపై పోరాడి ప్రాణాలర్పించిన వారి త్యాగాలను అవమానిస్తున్నరు. అందుకే 'తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ కార్యక్రమానికి హాజరు కావడం లేదు. కాంగ్రెస్ కు చేతనైతే 'తెలంగాణ విమోచన దినోత్సవం' పేరుతో ఉత్సవాలు నిర్వహిస్తే తప్పకుండా నేనే హాజరవుతా. వారికి చేతకాకుంటే కేంద్రం పరేడ్ గ్రౌండ్ లో అధికారికంగా నిర్వహిస్తున్న 'తెలంగాణ విమోచన దినోత్సవానికి' హాజరు కావాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నా."అని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చెప్పారు. ఈరోజు కరీంనగర్ లో మీడియాతో మాట్లాడిన బండి సంజయ్ కాంగ్రెస్, బీఆర్ఎస్ తీరుపై మండిపడ్డారు. విఘ్నేశ్వర నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ప్రశాంత వాతావరణంలో ఎలాంటి గొడవ లేకుండా నిర్వహించుకోవడం సంతోషంగా ఉంది. గణేశ్ నిమజ్జన కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ హాజరై ప్రశాంతంగా జరుపుకోవాలని కోరుతున్నా. హుస్సేన్ సాగర్ లో గణేశ్ నిమజ్జనంపై రాష్ట్ర ప్రభుత్వం భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ కమిటీతో చర్చించి ప్రజలకు అనుకూలమైన నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నా. హిందువుల పండుగలపై వివక్ష చూపుతున్నారనే భావన హిందువుల్లో నెలకొంది. ఆ భావనను తొలగించేలా ప్రభుత్వం వ్యవహరించాలి. భగవన్ విశ్వకర్మ జయంతి సందర్భంగా విశ్వకర్మలందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నా. అందులో భాగంగానే కరీంనగర్ లోని పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయాన్ని దర్శించుకుని వారు నిర్వహిస్తున్న ధార్మిక కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉంది. రేపు నరేంద్రమోదీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని కోరుతున్నా. తెలంగాణ విమోచన దినోత్సవం తెలంగాణ ప్రజలకు పండుగ రోజు. నిజాం నిరంకుశ పాలనపై పోరాడిన సమర యోధుల త్యాగాలను స్మరించుకోవాల్సిన రోజు. నాడు రజాకార్లు మహిళలను నగ్నంగా బట్టలిప్పించి బతుకమ్మ ఆడించిన దురాగతాలను మర్చిపోలేం. బైరాన్ పల్లి, పరకాల, గుండ్రాంపల్లి ఘటనలను మర్చిపోలేం. సర్దార్ పటేల్ 'ఆపరేషన్ పోలో' పేరుతో చేసిన సాహసంవల్లే నేడు నిజాం పాలన నుండి తెలంగాణకు విముక్తి కలిగింది.ఇంతటి మహత్తర ఘటనపై ఉత్సవాలు నిర్వహించుకునేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ ఊసరవెల్లి రాజకీయాలు చేస్తోంది. రజాకార్ల దళం సృష్టించిన పార్టీయే ఎంఐఎం. ఆ పార్టీకి భయపడి, ఒక వర్గం ఓట్ల కోసం కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు తెలంగాణ విమోచన దినోత్సవం జరపకుండా ప్రజలను వంచిస్తున్నయి. నాటి యోధుల త్యాగాలను మర్చిపోయారు. ఓట్ల కోసం రజాకార్ల పార్టీని సంకనేసుకుని తిరుగుతుండం సిగ్గు చేటు. రజకార్ పార్టీ వారసుడు ఒవైసీ ప్రభుత్వ భూములను కబ్జా చేసి పేదలను దోచుకుంటున్నరు. అట్లాంటి ఒవైసీని సిగ్గు లేకుండా పేదల పక్షపాతి అని పొగడం సిగ్గు చేటు. ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే కూల్చకుండా ఒవైసీకి వంతపాడుతున్నరు. సర్దార్ పటేల్ మాకు వీరుడే... పటేల్ వారుసలం మేమే. తెలంగాణకు విముక్తి కల్పించిన సర్దార్ వల్లభాయి పటేల్ ముమ్మాటికీ బీజేపీకి వీరుడే. ఆ పటేల్ వారసులమని చెప్పుకునేందుకు మేం గర్వపడుతున్నాం. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోక వస్తే హైదరాబాద్‌లో సర్దార్ వల్లభాయి పటేల్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తాం. సచివాలయం వద్ద రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు కాంగ్రెస్ రాజకీయ డ్రామాలకు నిదర్శనం. 6 గ్యారంటీలపై శ్వేత పత్రం విడుదల చేయాలి. దమ్ముంటే 6 గ్యారంటీల్లో ఎన్ని అమలయ్యాయి? ఎంత మంది లబ్ది పొందారు.? ఎన్ని నిధులు ఖర్చు చేశారనే అంశంపై దమ్ముంటే శ్వేత పత్రం విడుదల చేయాలి. చేతనైతే 6 గ్యారంటీలపై ప్రజల్లో చర్చ పెట్టాలే తప్ప విగ్రహాల లొల్లి సిగ్గు చేటు.కేజ్రీవాల్ సీఎం పదవికి రాజీనామా చేయడంపై.... ఇక్కడ కేసీఆర్ కుటుంబం ఖాళీగానే ఉంది కదా. ఆయన కుటుంబంలో ఎవరికో ఒకరికి ఆ పదవి ఇస్తారేమో. ఎందుకంటే ఇద్దరిదీ లిక్కర్ కేసే. వారి విధానాలు, బంధాలు, వ్యాపారాలు ఒక్కటే. అందుకే కేసీఆర్ కుటుంబంలో ఒకరికి సీఎం పదవి ఇస్తారేమో(వ్యంగ్యంగా)తెలంగాణ ప్రజా పాలన దేనికోసం? ఎవరికి భయపడి తెలంగాణ విమోచన దినోత్సవం అని ఎందుకు అధికారికంగా ఉత్సవాలు నిర్వహించడం లేదు? పేరు మార్చి తెలంగాణ చరిత్రనే కనుమరుగు చేస్తున్నరు. అందుకే 'తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ కార్యక్రమానికి హాజరు కావడం లేదు. కాంగ్రెస్ కు చేతనైతే 'తెలంగాణ విమోచన దినోత్సవం' పేరుతో ఉత్సవాలు నిర్వహిస్తే తప్పకుండా నేనే హాజరవుతా. వారికి చేతకాకుంటే కేంద్రం పరేడ్ గ్రౌండ్ లో అధికారికంగా నిర్వహిస్తున్న 'తెలంగాణ విమోచన దినోత్సవానికి' హాజరు కావాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నా. 6 గ్యారంటీలపై మేం నిలదీస్తుంటే...కాంగ్రెస్, బీఆర్ఎస్ విగ్రహాల పేరుతో లొల్లి చేస్తూ మీడియాకు ఎక్కుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయి. వాళ్లెన్ని కుట్రలు చేసినా ప్రజల గుండెల్లో ఉన్నది బీజేపీనే. ప్రజల కోసం పోరాడే పార్టీ బీజేపీయే.

# నవరాత్రులు పూజలు అందుకున్న వినాయక లడ్డు ప్రసాదం 5016 రూపాయలు



**ములుగు జిల్లా, సెప్టెంబర్ 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** గోవిందరావుపేట మండల కేంద్రంలోని చల్వాయి గ్రామపంచాయతీ పరిధిలో గల 5వ వార్డు పోచమ్మ బజారులో విగ్నేశ్వర కమిటీ ఆధ్వర్యంలో వినాయకుని ఏర్పాటు చేసుకొని అంగరంగ వైభవంగా నవరాత్రులు పూజలు పూజలు అందుకున్న పవిత్రమైన లడ్డు ప్రసాదాన్ని విఘ్నేశ్వర కమిటీ సభ్యుడైన ముద్దసాని సాయిబాబా యొక్క లడ్డు ప్రసాదాన్ని 5016 రూపాయలకు దక్కించుకోవడం జరిగింది ఇంత పవిత్రమైన లడ్డు ప్రసాదం నాకు దక్కడం వినాయకుడు నాకు ఇచ్చిన అదృష్టంగా భావిస్తూ యొక్క ప్రసాదాన్ని అదృష్టంగా భావిస్తూ స్వీకరిస్తున్నాను అని అన్నారు కార్యక్రమంలో అధ్యక్షులు పోషాల్ రాజు మరియు కమిటీ సభ్యులు బొల్లం నవీన్ గాదం రమేష్ ముద్దసాని టోనీ రావుల యాకూబ్ రెడ్డి రావుల సంజీవ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# విగ్రహా అన్నదాతలకు వినాయక కమిటీ ఘనంగా సన్మానం





**కురవి, సెప్టెంబర్ 16(పిసిడబ్ల్యూ న్యూస్):** మండలం మొగిలిచర్ల గ్రామంలోని గత 21 సంవత్సరాలుగా హిందూ సాంప్రదాయ భద్దంగా వస్తున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బెస్త బజార్ వినాయక కమిటీ ఐక్యమత్య కుటుంబ సభ్యులు గుడిబోయిన సతీష్ ఆధ్వర్యంలో నవరాత్రి పూజలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా విగ్రహ దాత మింగు విశ్వనాథం సంగీత, దంపతులు గణేష్ విగ్రహాన్ని బహుకరించగా అన్నదాత దేశబోయిన కృష్ణమూర్తి దంపతులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గణపతి ఆశీస్సులతో వారి ఎల్లప్పుడూ బాగుండాలని సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని విగ్రహాన్ని బహుకరించిన విశ్వనాథం సంగీత దంపతులు, వారి కుమారుడు అభిరామ్ కుమార్తె వైశాలి, అన్నదాత దేశ బోయిన కృష్ణమూర్తి దంపతులకు వారి కుమారుడు అనిల్ కు ప్రత్యేక కృతజ్ఞతలు అభినందనలు తెలుపుతూ వారి ఇరువురి కుటుంబ దంపతులకు బెస్త బజార్ వినాయక కమిటీ సభ్యులు అందరూ కలిసి శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బెస్త బజార్ వినాయక కమిటీ సభ్యులుమింగు దేవయ్య, బాణాల శ్రీనివాస్, పోలెబోయిన వెంకన్న, దేశబోయిన కొండలరావు, ఎర్రబోయిన శ్రీనివాస్, ఎర్రబోయిన నాగరాజు ,గుడిబోయిన రాధాకృష్ణ, ఎర్రబోయిన రాజశేఖర్, ఎర్రబోయిన శంకర్ దేశబోయిన నరేష్, గుడిబోయిన సతీష్, బాణాలు అరవింద్, గుడిబోయిన భరత్, నామ మణికంఠ, నామా రోహిత్, ఎర్రబోయిన గిరి ప్రసాద్, గుడిబోయిన లోకేష్, దేశబోయిన రవితేజ, గుడిబోయిన శ్రీను, మైస శ్రీను, గ్రామ ప్రజలు పెద్దలు యువకులు మహిళలు చిన్నారులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# పేద కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన నర్సింగం

- **అభినందించిన పోత్కపల్లి ఎస్సై అశోక్ రెడ్డి**



**ఓదెల, సెప్టెంబర్ 16:(పిసిడబ్ల్యూ న్యూస్):** పెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలోని కనగర్తి గ్రామంలో వినాయక మండపంలో నిరుపేద కుటుంబానికి పది వేల ఆర్థిక సాయం అందించి మచ్చ నర్సింగం మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పోత్కపల్లి ఎస్సై జి అశోక్ రెడ్డి హాజరై ఎస్సై చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా మచ్చ నర్సింగం మాట్లాడుతూ తన సొంత గ్రామానికి చెందిన నిరుపేదలైన పైడిపల్లి శృతి కుమార్ కుటుంబానికి పది వేల రూపాయలు అందించడం జరిగిందన్నారు.గత కొన్ని సంవత్సరాలుగా వినాయక నవరాత్రుల సందర్భంగా తొమ్మిది రోజులు అన్న ప్రసాదం అందిస్తూ స్వామి వారి పేరు మీద అనేక సేవా కార్యక్రమం ఉండేవాడని, ఈ సంవత్సరం నిరుపేద కుటుంబమైన పైడిపల్లి శృతి కుమార్ కుటుంబానికి ఆర్థిక సాయం చేయడంలో చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగ పోత్కపల్లి ఎస్సై అశోక్ రెడ్డి మాట్లాడుతూ పేద కుటుంబానికి ఎంతో పెద్ద మనసు చేసుకొని పదివేల రూపాయలు ఆర్థిక సాయం చేసినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు ఇలాంటి సేవా కార్యక్రమం చేయడం ఒక గొప్ప విశేషమని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ అశోక్ రెడ్డి, మచ్చ నర్సింగం, మాజీ ఎంపీటీసీ చొప్పరి సారమ్మ రాజయ్య, కాంగ్రెస్ గ్రామ శాఖ నాయకులు ఎం డి రఫీ, మేక శ్రీనివాస్, ఉడిగె సదయ్య, తోట కొమురయ్య, బాషు మియా తదితరులు పాల్గొన్నారు.

# పీస్ అండ్ వెల్ఫేర్ కమిటీ తరపున సల్ల పాకెట్ల పంపిణీ

**కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** వినాయక నిమ్మజనం సందర్భంగా నగరంలోని ఇందిరాచౌక్ వద్ద పీస్ అండ్ వెల్ఫేర్ కమిటీ తరపున అరటిపండ్లు, మంచినీరు మరియు సల్ల పాకెట్లను పంచిన ముస్లిం సోదరులు, ఏ పండుగనైన అందరం కలిసి మెలిసి సోదర భావంతో జరుపుకుంటామని స్థానికులు చెబుతున్నారు, కొందరు రాజకీయ నాయకులు వారి లబ్ధి కోసం చెడు పుకార్లను సృష్టిస్తారని అలాంటి వారిని గెలిపించి దేశాన్ని మట్టిపాలు చేయవద్దని చెప్పారు.






# రాంపల్లి చెరువులో వినాయక నిమజ్జన ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించిన అదనపు కలెక్టర్ రాధికా గుప్తా, చెర్మన్ చంద్రారెడ్డి



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,సెప్టెంబర్ 16,(పిసిడబ్ల్యూ న్యూస్):** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నాగారం మున్సిపాలిటీ రాంపల్లి చెరువులో వినాయక నిమజ్జన ఏర్పాట్లును క్షుణ్ణంగా పరిశీలించారు, ఎలాంటి అవకాతవకలు జరుగకుండా తగు జాగ్రత్తలు తిసుకోవాలని చూసించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్ర రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రాజేంద్ర కుమార్, ఏఈ నరేష్ కుమార్, సానిటరీ ఇన్స్పెక్టర్ రామ్ రెడ్డి, మెడికల్ ఆఫీసర్ మరియు నర్సింగ్ స్టాప్, పోలీస్ సిబ్బంది మరియు పురపాలక సిబ్బంది పాల్గొన్నారు.

# నిండు కుండలా మానేరు జలాశయం కాకతీయ కాలువ ద్వారా నీటి విడుదల



**కరీంనగర్ జిల్లా, సెప్టెంబర్ 16(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని లోయర్ మానేర్ జలాశయం పూర్తి స్థాయిలో జల కలను సంతరించుకుని నిండు కుండ ను తలపిస్తుంది, గతానెలరోజుల క్రితం పూర్తిగా ఎండినట్టు కనిపించిన జలాశయం గత కొద్దిరోజులుగా కురిసిన వర్షాలతో పాటు ఎగువ మానేర్ జలాశయం నుండి ప్రాజెక్టు లోకి నీరు వచ్చి చేరడంతో ఎల్ ఎం డీ పూర్తి స్థాయి నీటి మట్టానికి చేరుకుంది దీనితో ఎస్ ఆర్ ఎస్పీ అధికారులు సోమవారం ఉదయం ప్రాజెక్టు 2 గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు ఒక గంట తరువాత అధికారులు మళ్ళీ గేట్లను మూసివేశారు.ఎల్ ఎండీ పూర్తి స్థాయి నీటి మట్టం 24 టీ ఎం సీ లు కాగా 30 రోజుల క్రితం 5 టీ ఎం సీ ల నీరు మాత్రమే నిల్వ వున్న పరిస్థితి ఈ సమయంలో ఎగువ మానేర్ నుండి నీరు రావడంతో పాటు కొన్ని రోజులుగా కురిసిన భారీ వర్షాల వలన నీరు ప్రాజెక్టు లోకి వచ్చినది.ఎగువ మానెర్ నుంచి దిగువ మనేర్ కు 3500 క్యూసెక్కుల నీరు రావడంతో ప్రాజెక్టు నిండు కుండ లా మారింది. సోమవారం ఉదయం 6 గంటల సమయంలో ప్రాజెక్టు లోకి 3500 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతున్నట్లు అధికారులు గుర్తించి ఎగువ మానేరు నుండి వచ్చే నీటిని 2 గేట్ల ద్వారా విడుదల చేసారు. తదుపరి ఒక గంట తరువాత గేట్లను మూసివేసి కాకతీయ కాలువ ద్వారా 2000 క్యూసెక్కుల నీటిని దిగువన ఉన్న ఆయకట్టుకు విడుదల చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

# మానేర్ జలాశయంలో అరుదైన పెద్ద చేప

**కరీంనగర్ జిల్లా, సెప్టెంబర్ 16 (పీసీడబ్ల్యూ న్యూస్):** చేపల వేటకు వెళ్లిన జాలరికి 28 కిలోల బొచ్చే చేప దొరకడం అరుదుఈ సంఘటన కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని ఇందిరా నగర్ పరిదిలో గల గ్రామానికి చెందిన జాలారి తిరుపతికి లభించింది.ప్రతిరోజూ ఎప్పటి లాగే చేపల వేటకు వెళ్లిన ఇతనికి సోమవారం ఎల్ఎండీ జలాశయంలో 28 కిలోల బొచ్చె చేప దొరకడం అరుదు అని ఆయన హర్షం వ్యక్తం చేశారు,ఇంత పెద్ద చేప తో ఒక చిన్న పాటి విందు(ఫంక్షన్) ఏర్పాటు చేసుకోవచ్చని తెలిపారు.చాల సంవత్సరాలుగా చేపలు పట్టుతున్న మానేరు జలాశయంలో ఇన్ని కిలోల చేప వలకు (చిక్కడం)దొరకడం ఇదే మొదటి సారి అని తెలిపారు ,ఇంత పెద్ద చేప ను చూడడానికి ప్రజలు తరలి వచ్చారు.



# అంగరంగ వైభవంగా గణపతి నవరాత్రులు





**కరీంనగర్ జిల్లా, సెప్టెంబర్ 16 (పిసీడబ్ల్యూ న్యూస్):** మానకొండూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పది రోజులుగా పూజలందుకున్న గణనాథునికి సోమవారం రోజున ప్రత్యేక పూజలు నిర్వహించారు. మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, పర్యావరణాన్ని దృష్టి ఉంచుకొని వినాయక చవితి పండగ రోజున మట్టి విగ్రహాన్ని ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించిన విషయం తెలిసిందే.పూజ అనంతరం క్యాంపు కార్యాలయం నుంచి అల్గునూరు , సదాశివపల్లి మీదుగా మానకొండూర్ చెరువు వరకు శోభాయాత్ర సాగింది. అనంతరం గణపతి మహారాజ్ కి జై అంటూ జైజై నినాదాల మధ్య గణపతి విగ్రహాన్ని నిమజ్జనం చేశారు. ఈ శోభాయాత్రలో ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకులు మంచాల మహేందర్, పలకల శ్రీనివాస్ రెడ్డి, అజయ్ కార్యాలయ సిబ్బంది కిషన్ రెడ్డి,వాసాల తిరుపతి,పాశం లావణ్య,సంతోషి, దివ్య, రాజేశ్వరి, లక్మి,లక్ష్మణ్, శివ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా ముగిసిన గణపతి నవరాత్రులు



**కరీంనగర్ జిల్లా, సెప్టెంబర్ 16 (పిసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్ లోని శ్రీ తాపాల లక్ష్మీ నృసింహ స్వామి దేవాలయం లో గత పదిరోజులుగా పూజలందుకున్న గణనాథునికి సోమవారం రోజున దేవాలయ ప్రధాన అర్చకులు తిరునగరి వెంకటాద్రి స్వామి, వారి సహాయ అర్చకులు తిరునగరి లక్ష్మీ వర్ధన్ గార్ల చే ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం దేవాలయం నుండి మానేరు చెరువు వరకు శోభాయాత్ర సాగింది. అనంతరం గణపతి మహారాజ్ కి జై అంటూ జైజై నినాదాల మధ్య గణపతి విగ్రహాన్ని నిమజ్జనం చేశారు. ఈ శోభాయాత్రలో దేవాలయ అధ్యక్షులు ఐనుకొండ నాగేశ్వర్ రెడ్డి,సరోజన దంపతులు, ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి ఎల్లారెడ్డి ప్రేమలత దంపతులు,ఉపాధ్యక్షులు మడుపు అనంతరెడ్డి వసంత దంపతులు,మాజీ ఉప సర్పంచ్ మడుపు శ్రీనివాస్ రెడ్డి మమత దంపతులు శ్రీధర్ రెడ్డి అన్నపూర్ణ,దంపతులు,గుంటుకు కనకయ్య, గాదె వేంకటపతి భక్తులు,తదితరులు పాల్గొన్నారు.

## హసన్‌పర్తిలో ప్రశాంతంగా గణేశుని నిమజ్జనం

**హసన్‌పర్తి, సెప్టెంబర్ 16(పిసిడబ్ల్యూ న్యూస్):** హన్మకొండ జిల్లా హసన్ పర్తి పెద్ద చెరువు వద్ద గణేష్ నిమజ్జనం సందర్భంగా కట్టు దిట్టంగా ఏర్పాట్లు చేసి ఎలాంటి ఆవాంఛనియ సంఘటనలు జరుగకుండా జిల్లా కలెక్టర్, నగర కమిషనర్ ఏర్పాట్లు చేశారు.పోలీస్ బందోబస్త్ మరియు రెవెన్యూ, ఎంపిడిఓ మరియు ఆరోగ్య సిబ్బందిని ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో బిఆంయస్ పార్టీ 66 వ డివిజన్ అధ్యక్షులు పావుశెట్టి శ్రీధర్, సీనియర్ నాయకులు బోడ యుగంధర్, ఇమ్మడి రాజేందర్, కేదాసి రాకేష్, చంద్రకర్ రెడ్డి, రవి ప్రసాద్, నల్ల కిరణ్ ఆరోగ్య సిబ్బంది డాక్టర్ మహేందర్, డాక్టర్ విజయరెడ్డి, డాక్టర్ ప్రహ సిద్దు, డాక్టర్ అనూష, హెల్త్ సూపర్ వైజర్ లచ్చు, కందుకూరి సంతోష్, ఏ ఎన్ ఎం లు యం, సులోచన, ఏ విజయనిర్మల, టి రజిత, కె సుకన్య, ఆశలు ఏ నిర్మల, ఎం విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# రోటరీ క్లబ్ సేవలు అభినందనీయం

- సేవా కార్యక్రమాలు చేపట్టడంలో రోటరీ క్లబ్‌కు ఓ ప్రత్యేకత ఉన్నది.
- రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో తోపుడు బండ్ల పంపిణీ సందర్భంగా
- కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యలు..





**కరీంనగర్ జిల్లా సెప్టెంబర్ 16 (పీసీడబ్ల్యూ న్యూస్):** రోటరీ క్లబ్ కరీంనగర్ చేస్తున్న సేవలు అభినందనీయని, సేవా కార్యక్రమాల్లో రోటరీ క్లబ్ కు ప్రత్యేకత ఉందని కరీంనగర్ పార్లమెంటు సభ్యులు , బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి ,కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. రోటరీ క్లబ్ కరీంనగర్ ఆధ్వర్యంలో సోమవారం రోజున చైతన్యపురి మహాశక్తి ఆలయంలో నిర్వహించిన తోపుడు బండ్ల పంపిణీ కార్యక్రమానికి బండి సంజయ్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని రోటరీ క్లబ్ కరీంనగర్ , రోటరీ క్లబ్ మొయినాబాద్ సహకారంతో పది తోపుడు బండ్లను వీధి వ్యాపారులకు పంపిణీ చేసే కార్యక్రమాన్ని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ద్వారా సోమవారం రోజున వీధి వ్యాపారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ వీధి వ్యాపారులతో మాట్లాడారు.రోజువారి ఆదాయం ఎలా ఉంటుంది, మీ కుటుంబ పోషణ సరిపోతుందా..? అనే వివరాలు అడిగి తెలుసుకున్నారు. రోటరీ క్లబ్ అందించిన తోపుడు బండిని కుటుంబ పోషణకు ఉపయోగించుకోవాలని సూచించారు. అలాగే ఇంజనీర్స్ డే ను పురస్కరించుకొని ఇంజనీర్ లు జీవి కిషన్, పవన్ కృష్ణ, కిరణ్ కుమార్, అరవింద్, రామేందర్, రాజశేఖర్ లను కేంద్రమంత్రి బండి సంజయ్ సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డి. కె. ఆనంద్, రోటరీ క్లబ్ కరీంనగర్ అధ్యక్షుడు జి. వెంకట కిషన్, కార్యదర్శి పాక పవన కృష్ణ, మాజీ కార్పొరేటర్ చీటీ రామారావు, రామ్ మోహన్ రావు, ఆనంద్ కుమార్, పసుల తిరుపతి, ప్రభాకర్ రావు, చందర్ లక్ష్మీనారాయణ ,ఆంజనేయులు ,రాజేందర్, తిరుపతి, రోటరీ క్లబ్ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# షోకాజు నోటీసులు పంపిస్తావా...!

- ఖబడ్ధార్..మాదవరెడ్డి..!
- 40 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడుతూ పని చేస్తున్నాం
- బీఆరెస్ పార్టీ నుండి వచ్చిన నీవు మాకు షోకాజ్ నోటీసులు పంపిస్తావా..!
- ఊసరవెల్లిలా రంగులు మార్చి మీరు మాకు నోటీసులు పంపుతారా...!
- కాంగ్రెస్ పార్టీలోనే వర్గ భేదాలుగా మారుతున్న సంగెం మండలం
- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుల లెటర్ ప్యాడ్ లేకుండా షోకాజు నోటీసులు
- షోకాజు నోటీసులు పంపించే అధికారం ఎవరిచ్చారు....?
- సవాలు విసిరిన వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి లక్ష్మారెడ్డి ఎస్సి సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మెట్టుపల్లి ఏలీయా



**సంగెం,సెప్టెంబర్16(పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ పార్టీలో రోజురోజుకు విభేదాలుగా మారుతు పార్టీకి చెడ్డ పేరు తీసుకొస్తూ ఊసరవెల్లిలా రంగులు మారుస్తూ పార్టీలో రెండు మూడు వర్గాలుగా చేస్తూ షోకాజు నోటీసులు ఇచ్చే స్థాయికి ఎదిగారని జిల్లా కార్యదర్శి మాందాటి లక్ష్మారెడ్డి అన్నారు. ఈ సంఘటన సంగెం మండలంలో చోటుచేసుకుంది.కాంగ్రెస్ పార్టీ నుండి తమకు షోకాజ్ నోటీసులు ఇచ్చే అధికారం సంగెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చోళ్లేటి మాదవరెడ్డి కి లేదని అధికారం ఎవరు ఇచ్చారని,ఎస్సి సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మెట్టుపల్లి ఏలీయా అన్నారు.సోమవారం రోజున సంగెం మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ..తమ పై షోకాజు నోటీస్ ఇచ్చే ముందు తమ వివరణ తీసుకోవాలని మాకు షోకాజ్ ఇచ్చే అర్హత మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాధవ రెడ్డికి లేదని అన్నారు.ఇప్పటివరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నియామక పత్రం ఇవ్వలేదని, లెటర్ ప్యాడ్ కూడా లేదని అన్నారు.అలాంటి నీవు మాకు షోకాజ్ నోటిస్ ఇచ్చే అర్హత లేదని అన్నారు.మేము కాంగ్రెస్ పార్టీలో గత 40 సంవత్సరాలుగా పని చేస్తున్నామని,నిన్న మొన్నటి దాకా బీఆరెస్ పార్టీలో ఉండి,కాంగ్రెస్ పార్టీలోకి వచ్చి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులని అని,చెప్పుకుంటూ..షోకాజ్ నోటీసులు ఇవ్వటం ఏమిటి అని ప్రశ్నించారు.మీరు మంత్రివర్యులు కొండా సురేఖ,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎర్రబెల్లి స్వర్ణ వర్గమని మండలంలోని వివిధ గ్రామలలొ వర్గ విభేదాలు సృష్టిస్తున్నా మాదవరెడ్డిని పార్టీలో నుండి వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.సంగెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాధవరెడ్డి తన సొంత ప్రయోజనాల కోసం పార్టీలు మారుతూ పార్టీని భ్రష్టు పట్టిస్తున్నారని అన్నారు.వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ నుండి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి వరకు అందరిని తన మాయ మాటలతో అసలు సిసలు అయినా మాలాంటి క్రమశిక్షణ కలిగిన నాయకులను టార్గెట్ చేస్తూ తన చిల్లర రాజకీయాలతో మండలంలో ప్రతి గ్రామంలో మాలాంటి కార్యకర్తలను ఇబ్బందులకు గురిచేస్తూ పార్టీని నాశనం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇలాంటి వారిని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ప్రోత్సహించవద్దని వారు తెలిపారు.గత 30 సంవత్సరాలుగా సంగెం మండల కాంగ్రెస్ పార్టీలో హైట్రిక్ అధ్యక్షులు చింతలపల్లి గ్రామానికి చెందిన తీగల రవీందర్ గౌడ్ మండల కాంగ్రెస్ పార్టీలొ ఉండి ఏనాడూ ఇలాంటి చిల్లర రాజకీయాలు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల రాష్ట్ర నాయకులు ప్రవీణ్,జిల్లా నాయకులు కడిదెలా కట్టస్వామీ యాదవ్,సంగెం మండల మాజీ సర్పంచ్ గుండేటి ఎల్లయ్య,సంగెం గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు కుమారస్వామీ,గుగులోత్ శంకర్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.



# దేశం అరుణతారను కోల్పోయింది

- సీతారాం ఏచూరి ఆశయాలను కొనసాగిస్తాం
- సంస్మరణ సభలో వక్తలు



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 16 (పీసీడబ్ల్యూ న్యూస్):** ఈరోజు సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక పాత్రికేయుల భవనంలో మిల్కూరి వాసుదేవ రెడ్డి అధ్యక్షతన సీతారాం ఏచూరి సంస్మరణ సభను నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు ఆయన చిత్రపటానికి నివాళులు అర్పిస్తూ పూలమాలలు వేశారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి మాట్లాడుతూసిపిఎం జాతీయ కార్యదర్శి, సంఘసంస్కర్త,ఆర్థికవేత్త, మార్క్సిస్టు మహోపాధ్యాయులు కామ్రేడ్: సీతారాం ఏచూరి మరణం అత్యంత దురదృష్టకరమని అన్నారు. విద్యార్థి దశ నుండే దేశ రాజకీయాలపై అవగాహన ఏర్పరచుకొని సమ సమాజం కోసం కృషి చేసిన మహానీయుడు సీతారాం ఏచూరి అని ఆయన సేవలను కొని ఆడారు. బయట పోరాటాలవి కాకుండా పార్లమెంటులో ప్రజా సమస్యలపై గళం విప్పారని, పోరాడి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం,కార్మిక హక్కుల చట్టాలు సాధించుకోవడంలో కీలక పాత్ర వహించారని అన్నారు. భారత రాజకీయ వినీలాకాశం ఒక అరుణతారను కోల్పోవడం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని అన్నారు. కామ్రేడ్ సీతారాం ఏచూరి బ్రతికినంత కాలం పేద ప్రజల కోసమే బతికారని నమ్ముకున్న సిద్ధాంతానికి కట్టుబడి కమ్యూనిస్టు మార్క్సిస్టు పార్టీని ముందుకు నడిపారని అన్నారు.తెలుగు రాష్ట్రా ప్రజలతో అభినవ సంబంధం ఉందని, హైదరాబాదులోని పదవ తరగతి వరకు చదువుకొని జవహర్ లాల్ నెహ్రూ యూనివర్సిటీని కమ్యూనిస్టు కంచుకోటగా మలిచారని అన్నారు. పార్టీ విదేశీ వ్యవహారాలు చూసుకుంటూనే గొప్ప ఆర్థికవేత్తగా,సంఘసంస్కర్తగా, సామాజిక కార్యకర్తగా పేదల పక్షపాతిగా అనేక ఉద్యమాలు నిర్మించారని ఆయన సేవలను కొనియాడారు. కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం వామపక్ష ఉద్యమాలకే కాకుండా భారత దేశ రాజకీయాలకు పేద ప్రజలకు తీరని లోటని, నిబద్ధత కలిగిన సిద్ధాంతకర్తను కోల్పోవడం బాధాకరం అన్నారు.సీతారాం ఏచూరి నిష్ణాతుడైన నాయకుడని గొప్ప రచయిత దూర దృష్టి గల నాయకుడని పార్టీ ఆపద కాలంలో తన వ్యూహ చతురతను ప్రదర్శించి పార్టీ బలోపేతానికి కృషి చేసిన మహానీయులని అన్నారు. మూడు దఫాలుగా రాజ్యసభ సభ్యుడిగా, పార్లమెంట్లో సైతం ప్రజావాణిని వినిపించారని, బ్రతికినంత కాలం ప్రజల కోసమే బ్రతికి చివరికి తన పార్థీవ దేహాన్ని వైద్య విద్యార్థుల పరిశోధన కోసం ఎయిమ్స్ హాస్పిటల్ కి డొనేట్ చేయడం ఎంతోమందికి ఆదర్శం అన్నారు. ఆయనకు నిజమైన నివాళులు అర్పించడం అంటే కామ్రేడ్ సీతారాం ఏచూరి చూపిన మార్గాన్ని విడవకుండా తమ వంతుగా కార్యకర్తలు కృషి చేయడమే ఆయనకు అర్పించే నిజమైన నివాళులని అన్నారు. ఈ సంస్మరణ సభలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గీట్ల ముకుందరెడ్డి,గుడికందుల సత్యం,జి.బీమాసాహెబ్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు జిందం ప్రసాద్ మాట్లాడుతూకామ్రేడ్ సీతారాం ఏచూరి ఒక విప్లవ గని అని, ఉక్కు క్రమశిక్షణ కలిగిన పోరాటయోధుడని మతోన్మాదానికి వ్యతిరేకంగా, సమ,సమాజ స్థాపనే లక్ష్యంగా పనిచేశారని, కులాంతర వివాహం చేసుకొని ఆదర్శంగా నిలిచారని, ఆయన కుటుంబమే సమాజానికి ఆదర్శనీయమని, ఆయన మరణం తర్వాత కూడా జీవించి ఉండేలా శరీర దహనం చేయడం ఎంతోమందికి ఆదర్శనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు సుంకరి సంపత్, నరేష్ పటేల్, జిల్లా నాయకులు కోనేటి నాగమణి,జి.తిరుపతి, తిప్పారపు సురేష్,వడ్ల రాజు,రాయికంటి శ్రీనివాస్,పుల్లెల మల్లయ్య, గజ్జల శ్రీకాంత్,కాంపల్లి అరవింద్,కాల్వసురేష్,జనగం రాజమల్లు,రామ్మోహన్, నందల సత్యనారాయణ, రాంపెల్లి శ్రీనివాస్,దేవేంద్ర, రోజా రాణి,యమున మంచినీళ్ల లావణ్య,బోడ మోహన్ నాయక్,గుండేటి వాసుదేవ్,రాజు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మెట్టు రామలింగేశ్వర స్వామి కవ్వన్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన ప్రసాదం పంపిణీ


**హనుమకొండ ప్రతినిధి, సెప్టెంబర్ 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** హనుమకొండ ప్రధాన చౌరస్తా వద్ద శ్రీ మెట్టు రామలింగేశ్వర స్వామి కవ్వన్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన ప్రసాద్ కార్యక్రమం మాడిశెట్టి రాజేష్ కుమార్-జ్ఞానేశ్వరి చేతుల మీదుగా అన్నదాన ప్రసాదాన్ని 5000 మంది భక్తులకు పంపిణీ చేశారు. సోమవారం గణేష్ నవరాత్రుల ఉత్సవాల ముగింపు కార్యక్రమాన్ని పురస్కరించుకొని మెట్టు రామలింగేశ్వర స్వామి కవ్వన్స్ ట్రస్ట్ చైర్మన్ రాజేష్ కుమార్-జ్ఞానేశ్వరి దంపతులు, కుమార్తెలు రవిత్రేయాని, రీతు, రేణులతో కలిసి భక్తులకు అన్నదాన ప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా రాజేష్ కుమార్-జ్ఞానేశ్వరి దంపతులు మాట్లాడుతూ.. తాము గత కొన్ని ఏండ్లుగా శ్రీ మెట్టుగుట్ట రామలింగేశ్వర స్వామి ఆలయ ఆవరణలో సత్రాన్ని నిర్మించి, నిత్య అన్నదానాన్ని కొనసాగిస్తున్నామని, ఆ భగవంతుని ఆశీస్సులతో మరెన్నో సేవా కార్యక్రమాలు ట్రస్ట్ ఆధ్వర్యంలో చేస్తామన్నారు. రాజేష్ కుమార్-జ్ఞానేశ్వరి దంపతులు నిత్య అన్నదానం నిర్వహిస్తూ ఆదర్శంగా నిలుస్తూ వస్తున్నారు. అంతేకాకుండా ప్రతి సందర్భంలోనూ, ఈ కార్యక్రమంలోను నేనున్నా అంటూ.. ఎన్నో సేవా కార్యక్రమాలు చేసుకుంటూ మానవసేవే మాధవసేవ పరమవదిగా భావిస్తూ నిత్యం దైవచింతనలో ఉంటూ సేవా మూర్తులుగా నిలుస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.





# వివాహ బంధంతో ఒక్కటైన

## నటుడు సిద్దార్థ్ , నటి అదితిరావు హైదరీ





నటుడు సిద్దార్థ్ , నటి అదితిరావు హైదరీ తాజాగా వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. ఇరు కుటుంబాల పెద్దల సమక్షంలో వనపర్తిలోని దేవాలయంలో వీరి వివాహం జరిగింది. దీనికి సంబంధించిన ఫొటోలను సోషల్‌మీడియా వేదికగా అభిమానులతో పంచుకున్నారు. నువ్వే నా సూర్యుడు.. నువ్వే నా చంద్రుడు.. అలాగే నువ్వే నా తారాలోకం. మిసెస్ అండ్ మిస్టర్ అదు సిద్ధు‘ అని అదితి క్యాప్షన్ జత చేశారు. ప్రస్తుతం ఈ ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. నూతన జంటకు నెటిజన్లు శుభాకాంక్షలు చెబుతున్నారు. సిద్ధార్థ్‌తో రిలేషన్ గురించి అదితి ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. 'మహా సముద్రం' షూట్‌లో తమ మధ్య పరిచయం ఏర్పడిందన్నారు. కొంతకాలానికి అది స్నేహంగా మారిందన్నారు. తనకెంతో ఇష్టమైన ప్రదేశంలో సిద్దార్థ్ తనకు ప్రపోజ్ చేశాడని చెప్పారు. మా నాన్నమ్మ అంటే నాకెంతో ఇష్టం. హైదరాబాద్‌లో ఆమె ఒక స్కూల్ ప్రారంభించారు. అది నాకెంతో ప్రత్యేకం. నా చిన్ననాటి రోజులు అక్కడే ఎక్కువగా గడిపా. కొన్నేళ్లక్రితం ఆమె కన్నుమూశారు. ఈ విషయం సిద్దార్థ్‌కు తెలుసు. ఓ రోజు నా వద్దకువచ్చి.. ఆ స్కూల్‌కు తీసుకువెళ్లమని అడిగాడు. మార్చిలో మేమిద్దరం అక్కడికి వెళ్లాం. మోకాళ్లపై కూర్చొని.. అతను నాకు ప్రపోజ్ చేశాడు. ఆమె ఆశీస్సుల కోసమే తాను అక్కడ ప్రపోజ్ చేసినట్లు చెప్పాడని అదితి చెప్పారు.

అయితే సిద్దార్థ్ గతంలోనే పెళ్లి చేసుకోగా..అతనికిది రెండో వివాహం.

# త్వరలోనే పట్టాలెక్కనున్న 'ధూమ్ 4'

## కీలక పాత్రలో కనిపించనున్న సూర్య



బాలీవుడ్‌లో తెరకెక్కిన హెయిస్ట్ యాక్షన్ ఫిల్మ్‌లో 'ధూమ్' కు విశేష ఆదరణ ఉంది. 2004లో తెరకెక్కిన ఈ చిత్రానికి ఇప్పటికే పలు సీక్వెల్స్ వచ్చాయి. బాక్సాఫీస్ వద్ద అవన్నీ సూపర్ హిట్స్ అందుకున్నాయి. ఈ ఫ్రాంఛైజీలోనే త్వరలో 'ధూమ్ 4' పట్టాలెక్కనున్నట్లు తెలుస్తోంది. చిత్ర నిర్మాణసంస్థ యశ్ రాజ్ ఫిల్మ్స్ ఈమేరకు సన్నాహాలు చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. 'ధూమ్, పార్ట్ 2, 3'లకు కథను అందించిన ఆదిత్య చోప్రానే 'ధూమ్ 4'కీ వర్క్ చేస్తున్నారని.. ప్రస్తుతం ఉన్న ట్రెండ్‌కు అనుగుణంగా భారీస్థాయిలో దీనిని సిద్ధం చేసేందుకు నిర్మాతలు ప్రయత్నిస్తున్నారని తెలుస్తోంది. ఇదిలాఉండగా, ఈ చిత్రంలో కోలీవుడ్ నటుడు సూర్య కీలక పాత్రలో కనిపించనున్నట్లు సమాచారం. సినిమాలో ముఖ్యమైన ప్రతి నాయకుడి పాత్రలో సూర్య నటించనున్నారని.. ఈవిషయంపై చిత్రబృందం ఇప్పటికే ఆయన్ని సంప్రదించినట్లు వార్తలు వస్తున్నాయి. ఈ రోల్‌లో యాక్ట్ చేసేందుకు ఆయన ఆసక్తి చూపారని టాక్. దీనిపై పలువురు సినీప్రియులు ఆనందం వ్యక్తంచేస్తున్నారు. సూర్య యాక్ట్ చేస్తే మరో స్థాయిలో ఉంటుందని వారు భావిస్తున్నారు. మరి కొంతమంది మాత్రం అధికారిక ప్రకటన కోసం వేచి చూస్తున్నామని అంటున్నారు. నెగటివ్ షేడ్స్ ఉన్న పాత్రల్లో యాక్ట్ చేయడం సూర్యకు కొత్త ఏమీ కాదు. ఆయన ఇప్పటికే '24', 'విక్రమ్' చిత్రాల్లో అలాంటి రోల్స్ పోషించారు. 2022లో వచ్చిన 'విక్రమ్' చిత్రంలో రోలెక్స్‌గా కనిపించి అందర్నీ ఆశ్చర్యపరిచారు. మాదక ద్రవ్యాల ముఠాకు నాయకుడిగా ఆయన నటన అందర్నీ కట్టిపడేసింది. రోలెక్స్ పాత్ర కనిపించేది కేవలం కొన్ని నిమిషాలే అయినప్పటికీ.. సినిమాకే హైలైట్‌గా నిలిచింది.




# వైవిధ్యమైన కథతో గొర్రె పురాణం

వైవిధ్యమైన కథలతో ప్రేక్షకులను అలరిస్తున్న నటుడు సుహాస్ (ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'గొర్రె పురాణం' బాబీ దర్శకుడు. సెప్టెంబర్ 20న ఈచిత్రం విడుదల కానుంది. ఈ నేపథ్యంలోనే తాజాగా సినిమా ట్రైలర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ఒక గ్రామంలోని రెండు వర్గాల మధ్య ఒక గొర్రె వల్ల గొడవలు మొదలు కావడం.. దానిపై కేసు పెట్టడం వంటి అంశాలతో ట్రైలర్ ఆద్యంతం ఆకట్టుకునేలా సాగింది. విలక్షణమైన పాత్రలతో తనకంటూ నటుడిగా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్నాడు హీరో సుహాస్. గత నెల 'ప్రసన్నవదనం' అంటూ ప్రేక్షకుల ముందుకు వచ్చిన మంచి విజయాన్ని అందుకున్న ఈ కుర్ర హీరో మరో సినిమాను విడుదలకు సిద్దం చేశాడు. ఆయన ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం గొర్రెపురాణం సినిమాకు బాబీ దర్శకత్వం వహిస్తుండగా.. ఫోకల్ సినిమాస్ బ్యానర్‌పై ప్రవీణ్ రెడ్డి సినిమాను నిర్మిస్తున్నాడు. విడుదలకు ఇంకా నాలుగు రోజులే ఉండడంతో ట్రైలర్‌ను వదిలింది చిత్రయూనిట్. ఈ ట్రైలర్ చూస్తుంటే.. ఒక గొర్రె చేసిన పని వలన రెండు మతాలకు చెందిన ప్రజలు గొడవపడుతున్నట్లు ట్రైలర్ చూస్తే తెలుస్తుంది. అయితే అసలు గొర్రెకు హిందు, ముస్లింలకు మధ్య గొడవ ఏంటి.. రెండు మతాలకు చెందిన ఆ ఊరి ప్రజలు అసలు గొర్రెను ఎందుకు చంపాలి అనుకుంటారు. సుహాస్ జైలులో ఎందుకు ఉంటాడు. గొర్రెకు సుహాస్‌కు సంబంధం ఏంటి అనేది తెలియాలంటే ఈ సినిమా సినిమా చూడాల్సిందే.

# ప్రేమకు బ్రేకప్ చెప్పేశా



ఈ మధ్యకాలంలో ఇష్టపడిన వ్యక్తితో ప్రేమ, కొంతకాలానికి బ్రేకప్ సినీ సెలబ్రిటీల విషయంలోనూ ఇలాంటివి చూస్తూనే ఉంటాం. తాజాగా 'సీతారామం' ఫేం మృణాల్ ఠాకుర్‌కు కూడా బ్రేకప్ అయిందట. ఏడు నెలల క్రితం బ్రేకప్ జరిగిన విషయాన్ని తాజాగా రివీల్ చేసింది. ఇటీవల ఆమె ఓ పాడ్ కాస్ట్‌లో మాట్లాడుతూ తన లవ్ స్టోరీస్ గురించి చెప్పింది. ఒక వ్యక్తి జీవితంలోకి సరైన వ్యక్తి భాగస్వామిగా రావడానికి కాస్త సమయం పడుతుంది. ఈలోపు జీవితంలోకి వచ్చివెళ్లేవాళ్లు చాలామంది ఉంటారు. ఫైనల్‌గా మనకు ఎవరు సూట్ అవుతారనేది మనకే తెలుస్తుంది. ఆ విషయంలో పక్కాగా క్లారిటీ ఉండాలి. నేను గతంలో ఓ వ్యక్తితో రిలేషన్‌లో ఉన్నా. కానీ నటితో డేటింగ్ అతడికి ఎందుకో ఇష్టం లేదు. పద్ధతి గల కుటుంబం నుంచి వచ్చానని చెప్పాడు. ఆ మాట నాకు నచ్చలేదు. దీంతో బ్రేకప్ చెప్పేసుకున్నాం. ఏడు నెలల క్రితమే నాకు బ్రేకప్ అయింది. అయితే నన్ను చేసుకునేవాడికి లుక్స్ లేకపోయినా పర్లేదు కానీ మంచి మనిషి అయ్యిండాలి' అని మృణాల్ ఠాకుర్ చెప్పుకొచ్చింది. ఇప్పటివరకు తన జీవితంలో బ్రేకప్స్ జరిగాయి కానీ మరీ బాధ పడిపోయేంతలా ఏం కాలేదని మృణాల్ చెప్పింది. మ్యూచ్‌వల్ అండర్‌స్టాండింగ్ తోనే విడిపోయామని పేర్కొంది. హిందీ సీరియళ్లతో కెరీర్ ప్రారంభించిన మృణాల్ 'సీతారామం' తెలుగులో బ్లాక్ బస్టర్ ఎంట్రీ ఇచ్చింది. 'హాయ్ నాన్న', 'ఫ్యామిలీస్టార్' తదితర చిత్రాలతో గుర్తింపు తెచ్చుకుంది. ప్రస్తుతం హిందీ చిత్రాలతో బిజీగా ఉంది.

# రామ్ చరణ్.. బీస్ట్ మోడ్ ఆన్..




గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, తన తదుపరి సినిమా కోసం సిద్ధమవుతున్న విషయం తెలిసిందే. ఈ చిత్రానికి బుచ్చిబాబు సానా దర్శకత్వం వహిస్తున్నారు. భారీ బడ్జెట్‌తో తెరకెక్కనున్న ఈ ప్రాజెక్టును కిలారు వెంకట సతీష్ నిర్మించనుండగా, సుకుమార్ రైటింగ్స్ కూడా నిర్మాణంలో భాగమవుతోంది. ఈ ప్రాజెక్ట్ సెట్స్ పైకి రాక ముందు నుంచే భారీ అంచనాలను రేకెత్తిస్తోంది. బుచ్చిబాబు RC16 కోసం ప్రత్యేకంగా ఉత్తరాంధ్ర నేపథ్యంలో స్పోర్ట్స్ డ్రామా అంశాలతో కథ రాసారని టాక్. రామ్ చరణ్ ఈ సినిమాలో పూర్తిగా కొత్త లుక్‌లో కనిపించబోతున్నారు. ఇప్పటికే మేకోవర్ కోసం సన్నాహాలు ప్రారంభమైనట్టు తెలుస్తోంది. రామ్ చరణ్ తన పాత్ర కోసం నేటివిటీ టచ్ ఉన్న మాండలికంలో మాట్లాడతారని సమాచారం. ఇది చరణ్ నటనకు మరో సవాల్‌గా ఉండబోతుందని అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. RC16 కోసం చరణ్ శారీరకంగా మార్పు కోసం కసరత్తులు మొదలుపెట్టారు. ప్రత్యేకమైన ఫిజికల్ ఫిట్నెస్ తో మేకోవర్ అవ్వాల్సి ఉంది. రామ్ చరణ్ తన ఫిట్నెస్ కోచ్ శివోహంతో ఉన్న ఫొటోను పోస్ట్ చేశాడు. ఇందులో ఆయన కొత్త లుక్ కోసం చేసిన హార్డ్ వర్క్ స్పష్టంగా కనిపిస్తోంది. "బీస్ట్ మోడ్ ఆన్" అని చరణ్ ఈ ఫోటోకి క్యాప్షన్ ఇచ్చారు. సినిమా ప్రారంభానికి ముందే ఈ లుక్ పై చర్చలు మొదలయ్యాయి, ఇది అభిమానుల్లో మరింత అంచనాలను పెంచుతోంది. ఇక సినిమాలో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, ఏ.ఆర్. రెహమాన్ చాలా కాలం అనంతరం ఈ సినిమాతో తెలుగులో రీ ఎంట్రీ ఇచ్చారు. ఇప్పటికే మూడు పాటలను కంపోజ్ చేసినట్టు తెలుస్తోంది. సినిమాలో రెహమాన్ నుంచి వచ్చే బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ కూడా మరో హైలైట్ కానుందనే చర్చ మొదలైంది. ప్రత్యేకంగా, ఈ సినిమా రామ్ చరణ్ కెరీర్‌లో ఉత్తమమైన సినిమా అవుతుందనే టాక్ పరిశ్రమలో ఉంది. అంతేకాకుండా, బుచ్చిబాబు సానా దర్శకత్వం, కథాపరంగా ఆయన రాసిన డైలాగ్స్ ఈ సినిమాను మరింత స్పెషల్‌గా మార్చనున్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు. చరణ్ ఇందులో పంచ్ డైలాగ్స్ తో పాటు కొంత కామెడీ టైమింగ్ కూడా చూపించబోతున్నారని సమాచారం. మొత్తానికి, %=జ%16 చిత్రం రామ్ చరణ్ కెరీర్‌లో మరో కీలక ఘట్టంగా నిలవనుందని ఇండస్ట్రీలో పెద్ద ఎత్తున చర్చించుకుంటున్నారు